నవతెలంగాణ వరంగల్

1

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదివారం నవంబర్ 10, 2024 www.navatelangana.com



పక్కా ప్రణాళికతో ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ

కలెక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పక్కా ప్రణా ళికతో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలి పారు. జిల్లాలో సుమారు 2 లక్షల 63 వేల కుటుంబాలు (జీడబ్ల్యూఎంసీ, వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపల్ అర్బన్ పరిధిలో 1,17,256 కుటుంబాలు, రూరల్ పరిధి 11 మండలాల్లో 1,45,882) కుటుంబాలున్నట్లు అంచనా ఉందన్నారు. ప్రతి ఇంటి సర్వేకు పటిష్ట ప్రణాళిక చేశామని జిల్లా కలెక్టర్ వివరించారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వేపై సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్లు ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నమోదులు చేయాలని తెలిపారు. ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు, కలెక్టర్లు దృష్టికి తేవాలన్నారు. సర్వేపై ప్రజలతో మమేకమైతే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లకు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. వరంగల్ కలెక్టరేట్ నుండి ఈవీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఇన్‌ఛార్జ్ అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సీపీఓ గోవింద రాజన్ తదితరులు పాల్గొన్నారు.

సొంత గూటికి చేరిన పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి

కండువా కప్పి ఆహ్వానించిన ఉద్యమ నేత కేసీఆర్

ఉద్యమ పార్టీని వీడేదే లేదు : శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-రాయపర్తి



మలిదశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ అడుగు జాడల్లో నడిచి మిలియన్ మార్చ్ పోరులో జైలు పాలై అనేక ఆటు పోట్ల మధ్యలో ఉద్యమంలో కొనసాగుతూ గులాబీ జెండాను విడవని నాయకుడు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి రాజకీయ పరిణామాల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పాలనను చూసి విసుగు చెందిన ఆయన శనివారం ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ సీఎం కేసీఆర్ సమక్షంలో 500 మందితో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం కేసీఆర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో రానున్నది ఉద్యమ పార్టీనేనని స్పష్టం చేశారు. పాలకుర్తి నియోజకవర్గం ఎర్రబెల్లి దయాకర్‌రావు చేపట్టిన అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని నేడు సాగుతున్న ప్రజా పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని అభివర్ణించారు. తెలంగాణ ప్రజల కష్టాలు తీర్చడానికి బీఆర్ఎస్ పార్టీ ఉద్భవించిందని ఈవిషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని తెలిపారు. పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ఉద్యమ కాలం నుండి ప్రజాసేవ చేస్తున్నాడని చెప్పారు. చేపడుతున్న సేవా కార్యక్రమాల మూలంగా అనేకమంది ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. ఈకార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, ఎస్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గాంధీనాయక్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగుకుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గారె నర్సయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చెవ్వ కాశనాథం, ఎలమంచి శ్రీనివాస్‌రెడ్డి, ముద్రబోయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆడపిల్లల అభ్యున్నతికి అందరి సహకారం అవసరం

మండల మహిళా సహాయత కమిటీ అధ్యక్షులు రామకృష్ణ

నవతెలంగాణ-సంగెం



మహిళలు, ఆడపిల్లల అభ్యున్నతికి కోసం అందరి సహకారం అవసరమని మండల మహిళా సహాయత కమిటీ అధ్యక్షులు బి.రామకృష్ణ అన్నారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పద్మశాలి భవన్‌లో లింగ ఆధారిత హింస, సహకరించే వ్యవస్థల అనుసంధానంపై కమ్యూనిటీ ఆధారిత సంఘాల నాయకుల శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రామకృష్ణ మాట్లాడుతూ కుటుంబంలో మహిళల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, పిల్లల, కుటుంబ అభివృద్ధికి ఆడవారి కృషి ఎంతో ఉందని, ఎన్నో ఆటంకాలు ఎదుర్కొంటూ కుటుంబ ఉన్నతికి తోడ్పడుతున్నారన్నారు. కుటుంబపరంగా, సమాజపరంగా సమస్యలను వారు పరిష్కరించడానికి అందరూ సహకరించాలన్నారు. సర్వోదయ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్ మాట్లాడుతూ మహిళలకు హింసారహిత సమాజ నిర్మాణం కోసం వివిధ కార్యక్రమాలు చేస్తున్నదన్నారు. గ్రామ స్థాయిలో 9మంది సభ్యులతో మహిళా సహాయత కమిటీలను ఏర్పాటు చేసి కుటుంబ సమస్యలను పరిష్కరించుకునే విధంగా ఏర్పాటు చేయడమైనదన్నారు. సర్వోదయ ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ ఇందిర మాట్లాడుతూ మహిళా అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి వ్యవస్థలు, సంస్థలు పనిచేస్తున్నాయన్నారు. సమస్యలలో ఉన్న మహిళల కోసం వ్యవస్థల సమన్వయం చాలా అవసరమన్నారు. కుటుంబంలో ఆడ, మగ వ్యత్యాసం లేకుండా పెంచినప్పుడు సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో విజయ్‌ప్రకాష్, రాజకుమార్, చంద్రకాంత్, గోపి, శ్రవణ్ వివిధ గ్రామాల నాయకులు, సంస్థ నుండి వనిత, అక్తర్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

నవతెలంగాణ-చెన్నారావుపేట



కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు అందజేశారు. మండలంలోని లింగాపురం గ్రామంలో బాధిత కుటుంబాలకు మంజూరైన చెక్కులను అందజేశారు. లింగాపురం గ్రామానికి చెందిన పోతు రాంబాబుకు రూ.23వేలు, లావుడ్య లక్ష్మికి రూ.22 వేల 500, అజ్మీర లక్ష్మికి రూ.22వేలు, నరిగె శ్రీనివాస్‌కు రూ.14 వేల 500ల చెక్కులను చెన్నారావుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేష్‌లు అందజేశారు. అలాగే అక్కల్‌చెడ గ్రామానికి చెందిన ఈర్ల వనిత, బాధావత్ తిరుపతిలు అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. బాధిత కుటుంబాలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రూ.28 వేలు మంజూరయ్యాయన్నారు. ఆచెక్కులను గ్రామ కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాలకు అందించారు. ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావనిరమేష్, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోనగిరి స్వామి, లావుడ్య వెంకన్న, నాయకులు బోనగిరి సారయ్య, బాదావత్ వీరు, బాదావత్ పెద్ద వీరునాయక్, భూక్య సురేష్, పెద్దమ్మల రాజేందర్, ముత్యం భద్రయ్య, ఇస్లావత్ వీరునాయక్, ఇస్లావత్ స్వామి, ఈర్ల శ్రీను, ఒంటరి రాజు, రాంచంద్రు, కరెడ్ల శివ, కొమురయ్య, సేవియ, గోడిశాల రాజు, ఈర్ల వీరన్న, నాయిని రమేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేను పరిశీలించిన జడ్పీ సీఈవో

నవతెలంగాణ-వర్ధన్నపేట:



ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కుల గణన సర్వే మండలంలో శనివారం ప్రారంభమైంది. గ్రామాల్లో నిర్వహిస్తున్న కుల గణన సర్వేను జిల్లా అధికారులు పరిశీలించారు వర్ధన్నపేట మండలం కట్ర్యాల, ఇల్లంద గ్రామాలలో నిర్వహిస్తున్న సర్వేను జిల్లా పంచాయతీ పరిషత్ సీఈవో రాంరెడ్డి సందర్శించి సర్వే తీరును పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో అందరూ వ్యక్తులు సర్వే చేస్తున్న సమయంలో ఉండకపోయినా పర్వాలేదని ఒక వ్యక్తి ఉన్నప్పటికీ సమాచారం ఇవ్వవలసి ఉంటుందన్నారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శికి స్థానిక సిబ్బందికి సర్వేపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి గోవింద రాజన్, మండల పరిషత్ అధికారి వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి బస్సు శ్రీనివాస్, ఇల్లంద కార్యదర్శి రామారావు, సర్వే బృందం, ఆయా గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సర్వే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ సత్య శారద

తీగరాజుపల్లి, గవిచర్ల గ్రామాల్లో ఆకస్మిక తనిఖీ..

నవతెలంగాణ-సంగెం

మండలంలోని తీగరాజుపల్లి, గవిచర్ల గ్రామాలలో శనివారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామాల్లో వచ్చిన ఇమ్యునరేటర్లకు ప్రజలు సహకరించి వివరాలు అందించాలని ఆమె కోరారు. మొదట గ్రామాల్లో ఇంటిగణన ప్రకారం 150 ఇండ్లకు ఒక ఇమ్యునరేటర్ ని ఎన్నిక చేసి, కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను నమోదు చేస్తారరన్నారు. ఈకార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కె.వేదవతి, సీఈఓ రాంరెడ్డి, సీపీవో రాజన్, తహసీల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీఓ రవీందర్, ఎంపీఓ కొమురయ్య, తీగరాజుపల్లి స్పెషల్ ఆఫీసర్ కిషన్, గవిచర్ల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల కార్యదర్శిలు, తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వే..

సూచనలు ఇచ్చిన కమిషనర్ సుధీర్ బాబు

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మున్సిపాలిటీ పట్టణంలో శనివారం ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో మున్సిపల్ కమిషనర్, చైర్మన్‌లు పాల్గొని పలు సూచనలు అందించారు. వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలో 1 నుండి 12 వార్డులలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప్పట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మున్సిపల్ పరిధిలో ఉన్న వార్డులో (24)ఎన్యుమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేసి 24 మంది టీచర్లు అండ్ మున్సిపల్ అధికారులు ఎన్యుమరేటర్లను నియమించారు. సహాయకులుగా మున్సిపల్ సిబ్బందిని కేటాయించారు. 150 కుటుంబాలకు ఒక్క ఎన్యుమరేటర్‌ను నియమించారు. పది మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్ వైజర్, 24 మంది ఎన్యుమరేటర్లకు 3 సూపర్ వైజర్లను కేటాయిస్తూ వారికి శిక్షణ ఇచ్చి 6,7,8 తేదీలలో ఇంటింటికి తిరుగుతూ ఇంటింటికి స్టికరింగ్ వేసి 3712 కుటుంబాలను గుర్తించారు. గుర్తించిన కుటుంబాలలో రోజుకు 10 కుటుంబాల వివరాలు సేకరిస్తూ సర్వే శనివారం రోజున ప్రారంభించి సర్వే తీరును మున్సిపల్ చైర్మన్ సుధీర్ బాబు పలువురు పరిశీలిస్తూ పలు వార్డులలో తిరిగి వారికి సూచనలు అందించారు.



ప్రతి ఇంటిని సర్వే చేయాలి



జెడ్పీ సీఈవో రాంరెడ్డి

నవతెలంగాణ-పర్వతగిరి

కుటుంబ సర్వేలో ప్రతి ఒక్క ఇంటిని వదలకుండా సర్వే చేయాలని జెడ్పీ సీఈవో రాంరెడ్డి, సీపీవో గోవిందరాజన్‌లు ఆదేశాలు జారీ చేశారు. మండల లోని అన్నారం షరీఫ్ గ్రామంలో శనివారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను వారు పరిశీలించారు. ఈసందర్భంగా సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లకు తగు సూచనలు చేశారు. ఎన్యూమరేటర్లు ప్రతి రోజూ 10 నుండి 15 ఇండ్లు సర్వే చేయాలని, ఎలాంటి తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలని సూచించారు. ప్రతి ఒక్క ఇంటిని సర్వే చేయాలని ఆదేశించారు. అలాగే గౌరవ మండల ప్రత్యేకాధికారి నీరజ రావూర్ గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్ నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఆయాగ్రామాల ఎన్యూమరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



సర్వేలో తప్పులు లేకుండా చూసుకోవాలి

ఎంపీడీఓ శంకర్ నాయక్

పర్వతగిరి:

కుటుంబ సమగ్ర సర్వేలో ఎన్యుమరేటర్లు ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని స్థానిక ఎంపీడీవో శంకర్ నాయక్ సూచించారు. మండలంలోని కల్లెడ గ్రామంలో శనివారం ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాస్‌లు పరిశీలించారు. ఈసందర్భంగా సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లకు తగు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారుగా 16 వేల ఇండ్లు ఉండగా 93 మంది ఎన్యూమరేటర్లు, 12 మంది సూపర్‌వైజర్లు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో పనిచేస్తున్నారన్నారు. రోజుకు 10 ఇండ్ల చొప్పున సర్వే చేపట్టి 15 రోజుల్లో పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవుడు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్యుమరేటర్లు జాగ్రత్తలు తీసుకోవాలి

కుటుంబ సమగ్ర సర్వేలో అవకతవకలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పర్వతగిరి ఎంపీడీఓ శంకర్ నాయక్ తెలిపారు. పర్వతగిరి పట్టణ కేంద్రంలోని గుడివాడలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా తగు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆయనతోపాటు ఎంపీఓ పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు రఘు, దయాకర్, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెగ్యూలర్ న్యాయమూర్తులను నియమాకం చేయాలి

హైకోర్టు న్యాయమూర్తికి బార్ అసోసియేషన్ వినతి

నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట కోర్టులో ముగ్గురు న్యాయమూర్తులను నియమాకం చేయాలని హైకోర్టు న్యాయమూర్తులకు బార్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. శనివారం నర్సంపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సృజయ్‌పాల్, మౌషమి బట్టాచార్యలకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టపాక రవి మాట్లాడుతూ మూడు కోర్టుల్లో రెగ్యూలర్ న్యాయమూర్తులు లేకపోవడం వల్ల కక్షిదారులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే న్యాయమూర్తులను నియమాకం చేసి కేసుల విచారణ సవ్యంగా సాగేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఇందుకు న్యాయమూర్తులు సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. ఈసందర్భంగా బార్ అసోసియేషన్ కార్యదర్శి సిలువేరు కిరణ్‌కుమార్, మోటూరి రవి, అంబటి రాజ్‌కుమార్, జూనియర్ సివీల్ జడ్జి కోర్టు ఏజీపీ బండి శివ, న్యాయవాదులు దాస్యం రంగనాథ స్వామి, పండుగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సర్వేకు ప్రజలు సహకరించాలి



మండల నోడల్ ఆఫీసర్ నల్ల శ్రీవాణి

నవతెలంగాణ - చెన్నారావుపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సర్వేకు ప్రజలు సహకరించాలని మండల నోడల్ ఆఫీసర్, ఎంపీడీవో నల్ల శ్రీవాణి, మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్‌రాజులు అన్నారు. ఈసందర్భంగా మండల నోడల్ ఆఫీసర్ ఎంపీడీవో శ్రీవాణి మాట్లాడారు. మండలంలోని 30 గ్రామాలలో 95 బ్లాక్‌లను, 10 బ్లాకులకు ఒక్కొక్క సూపర్‌వైజర్ చొప్పున 10 మందిని నియమించామని, ఇంటింటి సర్వే నిర్వహించడానికి 95 మంది ఎన్యుమరేటర్లను నియమించినట్లు తెలిపారు. ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరుగుతూ కుటుంబ సర్వేను చేపట్టారు. ఈసందర్భంగా గ్రామాలలో తిరుగుతూ సర్వేను పరిశీలించారు. గ్రామాల్లోకి కుటుంబ సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్లు, సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఆయేషా పర్వీన్, నరేందర్, కళ్యాణి, తిరుపతి, శశికుమార్, ముక్కెర ఈశ్వర్, సృజన్, రణధీర్, రషీద్, కిషోర్‌కుమార్, ఎన్యుమరేటర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిని తప్పకుండా సర్వే చేయాలి

మండలంలో ఇంటింటా జోరుగా సర్వే

నెక్కొండ:

గ్రామాల్లో సర్వే చేపడుతున్న ఎన్యురేటర్లు తప్పకుండా ప్రతి ఇంటికి వెళ్లి ఇంటిలోనే సభ్యుల వివరాలన్నింటిని పూర్తిస్థాయిలో సేకరించాలని మండల ప్రత్యేక అధికారి అనురాధ సూచించారు. శనివారం నెక్కొండ, అప్పలరావుపేటలో ఎన్యురేటర్లు, కార్యదర్శులు సదానందం, నరేష్‌లు చేస్తున్న సర్వేను ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌తో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. నెక్కొండ మండలంలోని 39 గ్రామ పంచాయతీలో ఇంటింటి సర్వేలో భాగంగా ఎన్యురేటర్లు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. గత మూడు రోజులుగా ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేటర్లు ఇంటి యజమాని పేరిట ఇళ్లకు స్టిక్కర్లు అతికించారు. ఒక్కొక్క ఇంటిలో ఇంటి యజమానితోపాటు కుటుంబ సభ్యులందరి వివరాలు, ఆధార్ కార్డుల సంఖ్య, ఆస్తుల వివరాలు, వాహనాలు, చదువు, ఇతరత్ర వివరాలను అడిగి తెలుసుకుని ఫారాలను నింపుతున్నారు. ఒక్కో ఫారంలో 56 రకాల వివరాలను సేకరిస్తున్నట్లు ఎన్యురేటర్లు చెబుతున్నారు. ఎన్యురేటర్లు గ్రామాల్లో సేకరిస్తున్న వివరాలను మండల ప్రత్యేక అధికారి అనురాధ, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, సూపర్‌వైజర్లు జాకబ్‌లు సర్వే సిబ్బందితోపాటు వెళ్లి సరైన వివరాలను సరిగ్గా సంబంధిత కాలాలలో పూర్తించాలని ప్రతి ఇంటిని తప్పకుండా సర్వే చేయాలని వారికి సూచించారు.



జోనల్ క్రీడలకు సర్వం సిద్ధం

ఈనెల 11 నుండి 14 వరకు క్రీడోత్సవాలు..

నవతెలంగాణ-రాయపర్తి

ప్రతిష్టాత్మకంగా నిర్వహిం చబోతున్న జోనల్ క్రీడలకు మండల కేంద్రం శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను సర్వం సిద్ధం చేసినట్టు జోనల్ ఆఫీసర్ అలివేలు తెలిపారు. శనివారం గురుకుల హాస్టల్‌ను సందర్శించారు. హాస్టల్ పరిసరాలను పరిశీలించారు, విద్యార్థినిలు ఆడే క్రీడ మైదానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈనెల 11 నుంచి 14వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జోనల్ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అండర్ 14, 17, 19 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, హైడ్‌బాల్, చదరంగం, క్యారం, బాల్ బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడోత్సవాల్లో వరంగల్, హన్మకొండ, మహబూబాద్ జిల్లాల నుంచి రాయపర్తితో పాటు దుగ్గొండి, పర్వతగిరి, మడికొండ, పరకాల, ఎల్కతుర్తి, హసన్‌పర్తి, ధర్మసాగర్, వరంగల్ వెస్ట్ ఆత్మకూర్, మహబూబాద్, ఇనుగుర్తి, తొర్రూర్, నరసింహులపేట గురుకుల హాస్టళ్లకు చెందిన 1190 మంది విద్యార్థినిలు క్రీడల్లో పాల్గొంటారని వివరించారు. సుమారు 120 మంది అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొననున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు భోజన వసతితో పాటు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థినిలు క్రీడల్లో రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జోనల్ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈక్రీడల్లో రాణించిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి గురుకుల క్రీడోత్సవాల్లో పాల్గొననున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డీసీఓ అపర్ణ, హన్మకొండ డీడీఓ ఉమ మహేశ్వరి, ప్రిన్సిపాల్ సరిత, ఇన్‌ఛార్జ్ సమ్మయ్య, గేమ్స్ కో-ఆర్డినేటర్ కళమ్మ, పీడీ ప్రభావతి, ఉపాధ్యాయులు సృజన, రమ్య సుధ, కల్పన, వేణు తదితరులు పాల్గొన్నారు.

యువతీయువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి



18 సంవత్సరాలు పై బడిన యువతీయువకులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని నెక్కొండ గ్రామీణ హితకారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, చింత నెక్కొండ బ్రాంచి అధ్యక్షులు గటిక మల్లయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు అనే వజ్రాయుధంతో నవ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టును ఖండిస్తున్నాం..

నవతెలంగాణ-చెన్నారావుపేట



హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర రెండవ విడత దళిత బంధు సాధన సమితి నర్సంపేట డివిజన్ నాయకులు సాధు నర్సింగరావు, నర్మెట సాంబయ్యలు అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలోని రెండవ విడత దళిత బంధు లబ్ధిదారుల తరఫున పోరాటం చేస్తూ వారికి అండగా నిలిచిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్టును తీవ్రంగా దళిత బంధు కమిటీ తరఫున ఖండిస్తున్నట్లు తెలిపారు. శాంతియుతంగా దళితబంధు లబ్ధిదారుల దరఖాస్తులు స్వీకరించడానికి వచ్చిన ఒక ఎమ్మెల్యేని పోలీసుల ద్వారా నిర్బంధించి భయపెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గమని, కౌశిక్‌రెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి దళిత బంధు లబ్ధిదారులు అందరి పక్షాన అండగా ఉంటామని, దళితుల కోసం పోరాడే ఏనాయకుడైనా పార్టీలకతీతంగా కాపాడుకుంటామని వారు తెలిపారు.

ఆటో యూనియన్ అధ్యక్షునిగా మహ్మద్ సలీం ఎన్నిక

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ అడ్డా ఆటో యూనియన్ నూతన అధ్యక్షునిగా మహ్మద్ సలీం ఎన్నికయ్యారు. శనివారం ఎనుమాముల మార్కెట్ ఆవరణలో యూనియన్ మాజీ అధ్యక్షుడు బొంబాయి శ్రీను ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా మహ్మద్ సలీం, ఉపాధ్యక్షునిగా త్రికోవెల వేణు, కార్యదర్శిగా పాలకుర్తి ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా లాసాని సాంబయ్య రాజేష్‌ఖన్నా శ్రీనివాస్, పాషా, మధు, వెంకన్నలను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు సలీం మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో యూనియన్ మాజీ అధ్యక్షుడు అడుప మహేష్ నాయకులు అఫ్జల్, శ్యాంసుందర్, కుమార్, శ్రీధర్, మధు, జావీద్, జాని తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ..రైతు మృతి

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం రామ్‌దాన్ తండా పరిధిలోని జగన్ తండాకు చెందిన భూక్య మైబు(35) అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. భూక్య మైబు తన ఎకరం పొలంతో పాటు మరొక ఎకరం పొలం తీసుకుని సాగు చేస్తుండగా గత సంవత్సరం దిగుబడి రాక అప్పులయ్యాయని ఈసంవత్సరం కూడా అధిక పెట్టుబడి అయినప్పటికీ దిగుబడి సరిగా రాక అప్పుల బాధతో మనోవేదన చెంది ఆత్మహత్యకు పాల్పడగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు శనివారం మతుని భార్య రజిత ఫిర్యాదు ఇచ్చినట్లు ఎస్సై చందర్ తెలిపారు భూక్య మైబు తీసుకున్న ట్రాక్టర్ కిస్తీలు కట్టలేని పరిస్థితిలో పంట చేతికి రాక ఈనెల7 తేదీన మధ్యాహ్నం 3 గంటలకు పొలంలో పురుగుల మందు తాగి తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నానని, అప్పుల బాధ తట్టుకోలేకపోయానని భార్యకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వెళ్లి పురుగుల మందు సేవించిన భూక్య మైబూను ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నాగలి దున్నుతూ.. గుండెపోటుతో రైతు మృతి..

నవతెలంగాణ-సంగెం.



మండలంలోని కృష్ణానగర్ గొల్లపల్లె గ్రామానికి చెందిన ఎల్లబోయిన రాజాలు అనే రైతు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మొక్క జొన్న చేనులో నాగలి తోలడానికి వెళ్లిన రాజాలు మొక్కజొన్న చేను దున్ను తుండగానే గుండెపోటు రావడంతో కిందపడి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. గమనించిన చుట్టుపక్కల వారు వెళ్లి చూడగానే అక్కడికక్కడే మృతి చెంది ఉన్నాడు.

కుల గణన మహోన్నత కార్యక్రమం

నవతెలంగాణ-సుబేదారి



కుల గణన మహోన్నత కార్యక్రమం అని ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని జిల్లా కలెక్టర్లును, ఎన్యుమరేటర్లును అభినందించారు. ఉప ముఖ్యమంత్రి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియపై క్యాంపు కార్యాలయం నుండి సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్‌సుల్తానీయాలతో కలసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో నిరంతర పర్యవేక్షణ చేయాలని, కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలన్నారు. శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్లు దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకమైతే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లుకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్లు, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిడబ్ల్యుఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-హసన్‌పర్తి



హనుమకొండ డిఎంహెచ్ ఒ డాక్టర్ అప్పయ్య శనివారం హసన్‌పర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇందులో భాగంగా హసన్‌పర్తిలో ప్రజలకు వైద్యసేవలు ఏ విధంగా అందుతున్నాయనే దానిపై రోగులను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో చేయవలసిన అభివృద్ధి పనుల గూర్చి ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యుపిఎస్సి డాక్టర్ మహేంద్ర, పీహెచ్ఎల్ మెరీనా, సూపర్‌వైజర్ రూతమ్మ, ఫార్మసిస్ట్ అజిత, స్టాఫ్ నర్స్ విజయకుమారి, రేణుక, ఎల్‌టీ జనార్ధన్, హెచ్ఏ సంతోష్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

నేతల ఆశయ సాధనలో కార్యకర్తలు ముందుండాలి

- **టీడీపీ నేత అర్షణపల్లి విద్యాసాగర్‌రావు**

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టీఆర్, జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబునాయుడుల ఆశయ సాధనకు టీడీపీ కార్యకర్తలు అహర్నిశలు శ్రమిస్తూ కార్యసాధనలో ముందుండాలని టీడీపీ వరంగల్‌పార్లమెంట్ నియోజకవర్గ అడహక్ కమిటీ కన్వీనర్ అర్షనపల్లి విద్యాసాగర్‌రావు అన్నారు. వరంగల్ పార్లమెంట్ స్థాయి సభ్యత్వ నమోదు 2024-26 సన్నాహక సమావేశం శనివారం కాజీపేట బాపూజీనగర్ టీడీపీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. మొదట జరుగుతున్న పార్టీ సభ్యత నమోదుపై విస్తృతంగా చర్చించారు. గ్రామ, మండల, నియోజకవర్గ, పట్టణ, కార్పొరేషన్లలో క్షేత్రస్థాయి నుండి సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో అడహక్ కమిటీ సభ్యులు హనుమకొండ సాంబయ్య, పుట్ట రజినీకాంత్, ముంజా వెంకట్రాజం, చాడమరియ, నరేష్, శ్యామ్ సుందర్, శ్రీనివాస్, శ్రీకాంత్, రవీందర్ గుప్త, యాకుబ్, మనోహర్, మహేందర్, నరేందర్, సంపత్, కె.రాజు, జయశంకర్, విజయ్, శేషాద్రి, కుమారస్వామి ఉన్నారు.

18 ఏళ్లు నిండిన వారిని ఓటర్‌గా నమోదు చేయాలి

నవతెలంగాణ-శాయంపేట



2025 జనవరి 1 వరకు 18 ఏళ్లు నిండిన యువతి యువకులను ఓటర్ గా నమోదు చేయాలని తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ బిఎల్ఓ లకు సూచించారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు కొత్త ఓటర్ నమోదు, ఓటర్ సవరణ స్పెషల్ క్యాంపు ఈనెల 9, 10 లలో నిర్వహిస్తుండగా శనివారం మండలంలోని 42 పోలింగ్ కేంద్రాలలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపును తహసిల్దార్ సందర్శించి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ క్యాంపెయిన్ డే సందర్భంగా బిఎల్వోలు శని, ఆదివారాలు అందుబాటులో ఉంటారని, ఓటర్ నమోదుకు, ఓటర్ సవరణకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటర్ జాబితాలో ఓటర్ నమోదై ఏమైనా తప్పులు ఉన్నట్లయితే ఫారం - 8 ద్వారా సవరణ చేసుకోవాలని, కొత్త ఓటర్ నమోదుకు ఫారం - 6 నింపి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఆర్ఐ రమేష్, సీనియర్ అసిస్టెంట్ అచ్చారావు, జూనియర్ అసిస్టెంట్ శైలజ, బీఎల్ఓ లు సత్యం, సదయ్య, రత్నమాల, శ్వేత, రాజు, తులసి, మోహన్ పాల్గొన్నారు.

టెక్నో జియాన్‌లో ఆకర్షించిన విద్యార్థుల ఇన్నోవేషన్స్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ఎన్ఐటి వరంగల్ టెక్నో జీఎం రెండో రోజు కార్యక్రమంలో భాగంగా శనివారం అతిథి ప్రముఖుల ఉపన్యాసాలు మెకానికల్, ఎలక్ట్రానిక్ ,ఎలక్ట్రికల్ విద్యార్థులు అధునాతన సాంకేతిక



నైపుణ్యాలను ఉపయోగించి రూపొందించిన పరికరాలు వాహనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమా ని కి ముఖ్య అతిథిగా హాజరైన మోటివేషన్ స్పీకర్, ఫౌండర్ మ్యాథ్‌స్కేర్ డాక్టర్ గజేంద్ర పురోహిత్ మీ భవిష్యత్తును ఉద్దే శ్యంతో నడిపించండి అనే అంశంపై ప్రసంగించారు. ఇన్‌స్టిట్యూట్‌లో విద్యార్థులు తమ నాలుగేళ్లను ఎలా ఉపయోగించుకోవాలనే అంశంపై ఆయన మాట్లాడారు. మొదటి సంవత్సరంలో విద్యార్థుల అవసరాలు వారి లక్ష్యాన్ని ప్లాన్ చేసుకోవాలి, రెండవ సంవత్సరంలో విద్యార్థులు సర్టిఫికేషన్ కోర్సులు, ఇంటర్న్‌షిప్‌లకు సిద్ధం కావాలన్నారు . ప్రొఫైల్, రెజ్యూమ్ బిల్డింగ్, పోటీలలో పాల్గొనడం మూడవ సంవత్సరంలో దృష్టి పెట్టాలన్నారు. చివరి సంవత్సరంలో విద్యార్థి భవిష్యత్తు కోసం సిద్ధం కావాలి అని విద్యార్థి వ్యక్తిగత ఎదుగుదల కోసం రూపొందించుకోవాల్సిన కొన్ని కార్యకలాపాలపై ఆయన సలహా ఇచ్చారు.

మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ తనూ జైన్ నమస్తే వరంగల్ అంటూ మొత్తం ప్రేక్షకులను ఉత్సాహపరిచింది. విద్యార్థులు గెలుపు మనస్తత్వం ఎలా ఉండాలనే అంశంపై ఆమె మాట్లాడారు. తాను తీసుకునే ప్రతి చర్య ఒక చేతన నిర్ణయంగా ఉండాలని ఆమె అన్నారు. ప్రారంభ స్టార్టర్స్ మాత్రమే గెలుస్తారని, ప్రారంభ విజేతలు సాధకులు అవుతారని ఆమె అన్నారు. అవకాశాలను వదులుకోవద్దని, పని చేయడం విజయంగా భావించాలని కూడా అన్నారు. విద్యార్థులు రూపొందించి పాల్గొన్న ఈవెంట్స్ లలో ఫీల్ ది పెయిన్, ఈవెంట్‌లో దీనిలోపాల్గొనేవారు సిమ్యులేటర్ ద్వారా పీరియడ్స్ నొప్పులను అనుభవించారు. ఈ సిమ్యులేటర్ స్త్రీకి పీరియడ్స్ సమయంలో ఎలాంటి నొప్పి ఉంటుందో అదే విధమైన నొప్పిని సృష్టించడానికి కంపనాలు సృష్టిస్తుంది. పీరియడ్స్ పెయిన్ పై అబ్బాయిలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. 100 మంది పాల్గొనేవారిలో, ఒక పార్టిసిపెంట్ అతని నిర్వహణ నైపుణ్యాల ఆధారంగా ఫ్యూచర్ మేనేజర్‌గా ప్రకటించబడతా రు అని తెలిపారు విజేతను ప్రకటించడానికి నాలుగు రౌండ్ల మూల్యాంకనం ఉంటుంది అన్నారుఈ ఈవెంట్‌ను మేనేజ్‌మెంట్ స్టడీస్ సొసైటీ నిర్వహిం చారు. క్విజ్ క్లబ్ ఈ ఈవెంట్‌ను నిర్వహించింది. ఈ ఈవెంట్ నిధి వేట లాం టిది. సూచనల ఆధారంగా పాల్గొనేవారు నిధి వేటలో పాల్గొనవలసి ఉంటుంది.

ఉద్యోగులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి : ఆర్ఎం విజయభాను

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఉద్యోగులు ఆరోగ్యపట్ల శ్రద్ధ వహించాలని అప్పుడే విధులు సక్రమంగా నిర్వహించగలుగుతామని టీజీఎస్ ఆర్టీసీ వరంగల్ రీజియన్ మేనేజర్ డి.విజయభాను అన్నారు. శనివారం హనుమకొండ అలంకార్ ప్రాంతంలోని ఏఎంఆర్ కన్వెన్షన్ హాల్లో టీజీఎస్ ఆర్టిసి ఎస్సి, ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ రీజనల్ కమిటీ మొదటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆర్టీసీ రీజనల్ మేనేజర్ విజయ భాను హాజరై మాట్లాడుతూ ఉద్యోగులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆర్టీసీలో ఉద్యోగం చేయడం అంటే కఠినతరంగా మారిందని ఇలాంటి సమయంలో ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటే తప్ప విధులు సక్రమంగా నిర్వహించే పరిస్థితి లేద న్నారు.పిల్లలను కేవలం ఉద్యోగాలకు మాత్రమే సిద్ధం చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్లు మాధవరావు, భాను కిరణ్, డాక్టర్ మురళీ దర్శన్, రాష్ట్ర చైర్మన్ రాజయ్య నాయక్, కే.కృష్ణ, గడ్డం శ్రీనివాస్, వరంగల్ ఇన్చార్జి శేఖర్, రీజనల్ సెక్రెటరీ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యాయసేవల్లో అందరిని భాగస్వాములను చేయాలి





- **హైకోర్టు న్యాయమూర్తులు సుజయ్‌పాల్**

నవతెలంగాణ-నయీంనగర్

ప్రజలకు న్యాయం అందించే ప్రక్రియను కార్యనిర్వాహకులు క్షేత్ర స్థాయిలో న్యాయ సేవాసంస్థలు అందర్నీ భాగస్వామ్యం చేసుకొని కార్యక్రమాలు నిర్వహించాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ సుజయ్‌పాల్ మాట్లాడుతూ ప్రజలు 'ప్రాథమిక హక్కులు-విధులు' గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉచిత న్యాయ సహాయం అనేది స్వాతం త్ర్యం రాక ముందు నుంచే ఉందన్నారు. అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, స్వ యం సహాయక సంఘాలు గ్రామాల్లోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటారు కనుక న్యాయ సేవాధికార సంస్థలు వీరి ద్వారా గడపగడపకు న్యాయసేవలు అందించే ఏర్పాటు చేయాల న్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో కమ్యూనిటీ మీ డియేషన్ వ్యవస్థను ఏర్పాటు చేశామని ఇది సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజల మ ధ్య వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరిస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో న్యాయ సేవాసంస్థలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.

సభ్య కార్యదర్శి పంచాక్షరి మాట్లాడుతూ 'సత్వర న్యాయం సమన్యాయం. న్యాయ సేవాధికార సంస్థల విశిష్టతను గ్రామస్థాయిలలో కూడా విస్తృతపరచాలని తెలిపారు. న్యాయ సేవా సంస్థల స్కీముల గురించి ప్రజ లకు అవగాహన కల్పించి, వారికి లబ్ది కలిగేలా న్యాయ సేవాధికార సంస్థలు కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఒ, శ్రీ గురు దేవా చారిటబుల్ ట్రస్ట్, కే. ఎస్ఎం ఫౌండేషన్‌ల ద్వారా వైకల్యం కలిగిన వారికి లింబ్స్, వీల్ చైర్లు, ట్రై-సైకిల్స్, స్వయం సహాయక సంఘాలకు చెక్కులను అందించారు. కె.యస్.యం. ఫౌండేషన్ ద్వారా రెండు లాప్‌టాప్‌లను కూడా అందించారు.

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ లీగల్ సర్వీస్ డే జరుపుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. సఖి కేంద్రం ద్వారా మహిళలకు వైద్య న్యాయ తదితర సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా వివిధ సమస్యల పరిష్కారాన్ని కషి చేస్తున్నట్లు తెలిపారు. వయోవద్ధులకు కూడా కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వయోవద్ధులకు సంబంధించిన వివిధ కేసుల పరిష్కారం కోసం కషి చేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి ఆశ కార్యకర్తలు ద్వారా లీగల్ వాలంటరీగా ఉచితంగా అందిస్తున్న న్యాయ లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా సేవలను అందించేందుకు వాలంటరీ చేరవచ్చునన్నారు. లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా అందిస్తున్న న్యాయ సేవల గురించి ప్రజల్లో అవగాహన కనిపించాలి అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా మాట్లాడుతూ లీగల్ అవర్నెస్ పెరగాలని సేవల గురించి ప్రజలకు తెలియాలన్నారు. వివిధ అంశాలకు సంబంధించి అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ, వరంగల్-చైర్మన్ బివి.నిర్మలా గీతాంబ, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ-చైర్మన్ సిహెచ్.రమేష్‌బాబు, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, వరంగల్ సీపీ అంబర్ కిషోర్‌ఝా, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల కార్యదర్శులు ఎం.సాయికుమార్, క్షమాదేశ్ పాండే , వివిధ ప్రభుత్వ ఉన్నత అధికారులు, వరంగల్ హనుమకొండ జిల్లాల భారత్ సేవక్ ప్రెసిడెంట్స్ తీగల జీవన్‌గౌడ్, యం.రమేష్ బాబు, తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్లు బైరపాక జయకర్ సిరికొండ సంజీవరావు, ఉమ్మడి జిల్లాల న్యాయవాదులు, డిడబ్ల్యుఒ, డిఆర్డిఏ, మెప్మాసఖి, భరోసా, బీసీ వెల్ఫేర్, మైనారిటీ, డిఎంహెచ్ఓ, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబం పూర్తి వివరాలు విధిగా నమోదు చేయాలి

- **ఉమ్మడి వరంగల్ ప్రత్యేక అధికారి వినయ్‌కృష్ణారెడ్డి**



నవతెలంగాణ నయీంనగర్

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేచేస్తున్న ఎన్యుమరేటర్లు ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని సర్వే ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. శనివారం హనుమకొండ వడ్డేపల్లి పరిధిలోని శ్రీనగర్‌కాలనీలో ఎన్యుమరేటర్ల సర్వేతీరును ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జీడబ్ల్యుఎంసి కమిషనర్ అశ్వినీతానాజీ వాకడేలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్, సూపర్‌వైజర్లతో మా ట్లాడారు. ఎన్యుమరేటర్ నమోదు చేసుకున్న వివరాలను ఎరిశీలించారు. వివరాలను ఏవిధంగా నమోదు చేస్తున్నారని ఎన్యుమరేటర్ ను అడిగి తెలుసుకున్నారు. ఒక్కోఇంటికి సర్వే చేయడానికి ఎంత సమయం పడుతుందని అడిగితెలుసుకున్నారు. సర్వేచేస్తున్న ప్రాంతంలో ఎన్ని ఎన్యుమరే షన్ బ్లాకులుఉన్నాయని, ఎన్ని ఎన్యుమరేషన్ బ్లాకుల లో సర్వే పూర్తయిందనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే ప్రాంతంలోని కుటుంబాలకు ముందస్తుగా సమాచారం ఇచ్చినట్లయితే త్వరగా సర్వే పూర్తి చేయవచ్చునని ఎన్యుమరేటర్, సూపర్వైజర్లకు సూచించారు. ఏ ఒక్క ఇల్లు కూడా మిస్ కాకుండా సర్వే చేయాలన్నారు. ఎన్యుమరేటర్‌కు సంబంధిత బ్లాక్‌లలో సర్వే చేసినప్పుడు ఆ ప్రాంతం నలువైపులా హద్దులు తెలిసి ఉండాలన్నారు. సర్వే చేసిన ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించారా లేదా అనేది మున్సిపల్ అధికారులు తమ సిబ్బందికి తెలియజేయాలన్నారు.

సర్వే చేసిన ప్రతి కుటుంబం వివరాలను ఆన్లైన్లో నమోదు చేసేటప్పుడు జాగ్రత్తగా చేయాలని, ఇలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్, సూపర్వైజర్లకు సర్వేకు సంబంధించి పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటొరెడ్డి, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ ఫీజురీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

- **ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి**



నవతెలంగాణ-నయీంనగర్

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు ఉన్నాయని,ప్రభుత్వం బకాయిలను క్లియర్ చేస్తామని చెప్పి కూడా మాట మరిచారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు, ఓయూ పరిశోధక విద్యార్థి ఆర్ఎల్.మూర్తి అన్నారు. రాంనగర్ కార్యాలయంలో జరిగిన ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ సమావేశానికి జిల్లా అధ్యక్షులు స్టాలిన్‌అధ్యక్షత వహించగా ఆర్ఎల్.మూర్తి హాజరై మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేరు మీద రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు అవుతున్నా విద్యారంగ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో ధ్వంసమైన విద్యారంగాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పరిరక్షించే చర్యలు కనబడుట లేవని , ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్యా వరకు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరుమీద లక్షల రూపాయలు వసూలు చేస్తుంటే కూడా ఈ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.

ప్రధానంగా రాష్ట్రంలో సుమారుగా 8000 కోట్ల పైన పెండింగ్‌లో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు ఉన్నాయని ముఖ్యమంత్రి బకాయిలను క్లియర్ చేస్తామని చెప్పి మాటమరిచారన్నారు. ముఖ్యంగా గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల ఫుడ్ పాయిజన్ సంఘటనలు వరుసగా జరుగుతున్నాయని విద్యార్థులు చనిపోయినా కూడా ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. గురుకులాలు మంత్రులు ఎమ్మెల్యేలు ఇప్పటికీ సందర్శించడం లేదని , గురుకులాలకు అద్దె చెల్లించకపోవడంతో యాజమాన్యాలు విద్యాసంస్థకు తాళం వేసే పరిస్థితి దాపురించిందని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రానికి ఉన్నత విద్య కేంద్రాలైన కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించే దిశగా ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి మేధావులు, విద్యావంతులు, విద్యార్థులు విద్యార్థి సంఘాలతో చర్చించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ ఉపా ధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ పరిమళ అనూష జస్వంత్ జిల్లా కమిటీ సభ్యులు బొచ్చు ఈశ్వర్ బొజ్జ హేమంత్ ఎండి,ఇస్మాయిల్, సిద్ధార్థ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కడియం

నవతెలంగాణ-ఐనవోలు

ప్రజా సంక్షేమంతో పాటు రైతు సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గర్మిళ్లపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఎమ్మెల్యే శ్రీహరి అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులను రాజుగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఏ గ్రేడ్‌కు 2320, కామన్ రకానికి 2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, సన్న రకం ధాన్యానికి 500 బోనస్



అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఐనవోలు మండలం, గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన 6 మంది లబ్ధిదారులకు 6 లక్షల 696 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను అలాగే ఇద్దరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 47 వేల రూపాయల వి లువ గల చెక్కులను పంపిణీ చేశారు. వెంకటాపూర్ గ్రామానికి చెందిన 5 మంది లబ్ధిదారులకు 5 లక్షల 580రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను అలాగే 5గురికి ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 2 లక్షల 500 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు.

తులం బంగారం ఏది ఎమ్మెల్యే సార్ ....

గర్మిళ్లపల్లి గ్రామంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న సందర్భంలో గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన మహిళ తులం బంగారం ఏది సార్ అని ఎమ్మెల్యే శ్రీహరిని ప్రశ్నించారు. అందుకు ఎమ్మెల్యే కొంచెం సమయం పడుతుందని బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, వివిధ శాఖల అధికారులు, సొసైటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు , డైరెక్టర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

గదుల నిర్మాణానికి పూర్వ విద్యార్థుల చేయూత

- **అభినందించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

నవతెలంగాణ-హసన్‌పర్తి



హసన్‌పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ లోని పూర్వ విద్యార్థులు తరగతి గదుల నిర్మాణానికి చేయూత నందించారు. పాఠశాలలో చదివి వివిధ ఉన్నత ఉద్యోగాలు పొందిన పూర్వ విద్యార్థులు, తాముచదివిన ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేశారు.హసన్ పర్తి ప్రభుత్వ పాఠశాల్లో పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా పునరుద్ధరించిన నూతన గదులను శనివారం ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు ప్రారంభించారు. అనంతరం హసన్ పర్తి ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండ మీది కోటేశ్వరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నతపదవుల్లో ఉన్నవారు,తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలనికోరారు. తాము చదువుకున్న పాఠశాల అభ్యున్నతికి, పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘంలో చేరాలని ఆ సంఘ అధ్యక్షులు గుండమీది కోటేశ్వర రావు కోరారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాంబయ్య కోశాధికారి సత్య నారాయణరెడ్డి, హెచ్ఎం విజయలక్ష్మి, పూర్వ విద్యార్థిని రాజేశ్వరి, స్థానిక సిఐ చేరాలు, వి.చేరాలు, కాంగ్రెస్‌నాయకులు పొరెడ్డి మహేందర్ రెడ్డి, టి తిరుపతి, కనపర్తి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల పట్ల వివక్ష ఎందుకు : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కమలాపూర్



మత్స్యకారుల పట్ల ప్రభుత్వానికి వివక్షత ఎందుకని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం మండల కేంద్రంలో చెరువులో చేపల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల పట్ల ప్రభుత్వానికి వివక్షత ఎందుకని ప్రశ్నించారు.గత ప్రభుత్వంతో పోల్చుకుంటే సగంకూడా చేపల పంపిణీ చేయలేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మత్స్యకారులకు పంపిణీ చేయాల్సిన చేపల విషయంలో పూర్తిగా వివక్ష చూపిస్తుందని ఆరోపించారు. నియోజకవర్గం లో 283 చెరువులుఉన్నాయని గత ప్రభుత్వం కమలాపూర్ లో 16 లక్షల చేపలు పంపిణీ చేస్తే ఈసారి కేవలం ఎనిమిది లక్షల చాపలు మాత్రమే పంపిణీ చేశారన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తే దాడులకు పాల్పడతామంటూ బెదిరించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సష్టించిన బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు తెలంగాణ ప్రజల కోసమే పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ నాయకుల దిగజారుడు మాటలకు నిరసన బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నిరసన కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం కాళోజీ సెంటర్ వద్ద దాస్యం వినయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించి సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు.

అనంతరం మాజీ కుడా చైర్మన్లు మర్రి యాదవ రెడ్డి, సుందర్ రాజ్ యాదవ్‌తో కలిసి వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ గ్యారంటీలు అమలు చేయలేక రాజయాలు చేస్తున్నారని, తెలంగాణకు బ్రాండ్ ఇమేజ్ బీఆర్ఎస్ తెస్తే బ్యాడ్ ఇమేజ్‌ను కాంగ్రెస్ తీసుకొస్తుంకాంగ్రెస్ ప్రభుత్వం ఒకసారి పునరాలోచించుకోవాలని, కాంగ్రెస్ అన్యాయాలను, హామీలను అడుగుతుంటే అక్కసుతో కేసుల పాలు చేయాలని చూస్తున్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దోపిడి ముఠాను అరెస్ట్

నవతెలంగాణ-హసన్‌పర్తి



హనుమకొండ జిల్లా రాంనగర్‌కు చెందిన గోదారి శేఖర్, భూపాలపల్లి జిల్లా లక్ష్మి నగర్ కు చెందిన దుర్గం రాజయ్య,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం గడ్డంపల్లి గ్రామానికి చెందిన దుర్గం లక్ష్మయ్య అనే ముగ్గురు దారి దోపిడి ముఠా సభ్యులను శనివారం కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌లు అరెస్ట్‌చేశారు. గోదారిశేఖర్ అనే వ్యక్తి ఆటో నడుపుకొని జీవిస్తున్నాడు. కుటుంబ పోషణకు, జల్సాలకు సరిపోనందున ఎలాగైనా సులభంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో ఆటో నడుపుచుండగా తనకు హనుమకొండ పబ్లిక్ గార్డెన్ వద్ద పరకాలకు చెందిన లక్ష్మీ అనే మహిళ పరిచయం కాగా ఆమెకు వెయ్యి రూపాయలు ఇచ్చి ఆమెను తీసుకువెళ్లి ఆమె ఐడి కార్డు పెట్టి ఆమె పేరున ఒక ఎయిర్టెల్ సిమ్,ఒక జియో సిమ్ తీసుకొని వాటితో జోడి డాట్‌కామ్‌లో లక్ష్మీ అనే పేరుతో ఒక ప్రొఫైల్ క్రియేట్ చేసి మోసాలకు పాల్పడుతున్నాడు. వీరుచేసే మోసంలో శ్రీనివాస్ అనే వ్యక్తి చిక్కుకున్నాడు. శేఖర్ చేసే మోసాలలో తన బంధువు దుర్గం రాజయ్యను రాజయ్య వాళ్ళ సొంత అన్నయ్య దుర్గం లక్ష్మయ్య ను కూడా ఉపయోగించుకు న్నాడు. శేఖర్ చెప్పినట్టుగా రాజయ్య శ్రీనివాస్ ను కోమటిపల్లి రైల్వే గేటు అవతల నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లారు. శ్రీనివాస్ వద్ద బలవంతంగా బెదిరించి 24వేలు లాక్కున్నారు.సాంకేతిక పరిజ్ఞానంతో గోపాల్పూర్ జంక్షన్ వద్ద కేయూసి ఇన్స్పెక్టర్ తన సిబ్బందితో పట్టుకొని వారి వద్ద నుండి 3 సెల్ ఫోన్లు, రూ. 24వేల నగదు, ఒక ఆటో స్వాధీనం చేసుకున్నారు.

ఈ కేసుని తొందరగా చేదించిన కేయూసీ ఇన్స్పెక్టర్ రవికుమార్‌ను, ఎస్సైలు రవీందర్ ప్రవీణ్‌కుమార్, క్రైమ్ పోలీస్ లు నరసింహారావు,అహ్మద్ పాషా, రవి ప్రసాద్‌లను ఏసిపి దేవేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

ఆదివాసీ హక్కుల మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా మహాసభలను విజయ వంతం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర కన్వీనర్ బూర్స పోచయ్య అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఎన్నో అవమానాలకు, అన్యాయాలకు ఆదివాసీలు గురవుతున్నారని,ఆదివాసీలకు సరైన న్యాయం జరగడం లేదని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కో కన్వీనర్లు సిద్దబోయిన లక్ష్మీ నారాయణ, గుర్రాల రవీందర్, పెండూరి పుష్ప రాణి, ఆగబోయిన రవి, పొడెంబాబు, గొగ్గల గొప్పయ్య, సోయా రాజేందర్, రామ్మూర్తి పాల్గొన్నారు.

ఈ నెల 18 వరకు టెన్త్ పరీక్ష ఫీజు చెల్లించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మార్చి-2025లో జరిగే పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్, సప్లమెంటరీ విద్యార్థులు ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఈ నెల 18లోగా పరీక్షల ఫీజు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రూ.50ఆలస్య రుసుముతో డిసెంబరు 2వరకు, రూ.200ఆలస్య రుసుముతో డిసెంబర్ 12వరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబరు 21వరకు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పరీక్ష ఫీజు చెల్లించాలని సూచించారు. పరీక్షల ఫీజు రూ.125గా నిర్ణయించామన్నారు. ఒకేషనల్ విద్యార్థులు రెగ్యులర్ పరీక్ష ఫీజుతో పాటు రూ.60అదనంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు పట్టణాల్లో కుటుంబ వార్షిక ఆదాయం 24వేలు, గ్రామీణ ప్రాంతాల్లో 20వేల వరకు ఉన్నట్లయితే తహసిల్దార్ నుండి ఆదాయ ధ్రువపత్రం సమర్పిస్తే పరీక్ష ఫీజు నుంచి మినహాయింపు ఉంటుందని తెలిపారు.

వివేకానంద పాఠశాలను సీజ్ చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సోడి అశోక్



నవతెలంగాణ-ములుగు

ప్రభుత్వ నిబంధనలు తొక్కేస్తున్న మల్లంపల్లి వివేకానంద పాఠశాలను విచారణ జరిపించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ సభ్యులు సోడి అశోక్ డిమాండ్ చేశారు. ఆయన శనివారం ములుగు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రవేట్ పాఠశాలను సర్వే చేశారు. ఈ సర్వేలో అనేకంగా సమస్యలు వచ్చాయని, ప్రభుత్వం సెకండ్ శనివారం అని సెలవు ఉంటే వివేకానంద పాఠశాలలో మాత్రం నిబంధనలు పట్టించుకోకుండా ఇష్టానుసారంగా నడుపుతున్నారని ఆరోపించారు. వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారి విచారణ జరిపి మల్లంపల్లి ప్రైవేట్ పాఠశాలలు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తోన్న బీజేపీ

మహాసభలను విజయవంతం చేయాలి

సిపిఐ (ఎం) జాతీయ నాయకులు జి. నాగయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్రంలోని బిజెపి సర్కారు మూడు పర్యాయాలు అధికారంలోకి వచ్చి ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. పోరాడి సాధించుకున్న ఒక్కొక్క హక్కును తొలగిస్తుందని విమర్శించారు. శనివారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి వెలిశెట్టి రాజయ్య అధ్యక్షత వహించగా సిపిఐ (ఎం) రాష్ట్ర నాయకులు జే. వెంకటేష్, జిల్లా కార్యదర్శి బందు సాయిలుతో కలిసి ఆయన హాజరై మాట్లాడారు. ఈ నెల 21, 22వ తేదీల్లో జరిగే సిపిఐ(ఎం) 3వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ(ఎం) జాతీయ నాయకులు జి నాగయ్య పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో జరిగే ఈ మహాసభల జయప్రదానికి, విరివిగా విరాళాలు ఇచ్చి, భవిష్యత్తు పోరాటాలకు సహకరించాలని కోరారు. ఈ మహాసభలో మూడేండ్లలో సీపీఐ(ఎం) నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్తులో ప్రజల సమరశీల పోరాటాలకు రూపకల్పన చేస్తామని వివరించారు.

ప్రధానంగా ప్రధాని అవాసి యోజన పథకం కింద రూ.10లక్షలు ఇచ్చి ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మాణం చేస్తామన్న మాటలు నీటి మూటలే అయ్యాయన్నారు. సింగరేణి బొగ్గు బ్లాక్లను వేలం వేయటం, ప్రైవేటు వారికి అప్పగించే కుటిల ప్రయత్నాలు చేస్తున్నారనీ విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 49 కార్మిక చట్టాలను నాలుగు కోట్లుగా చేసి పెట్టుబడుదారులకు అనుకూలంగా కార్మికులకు వ్యతిరేకంగా తయారుచేసి, ఉన్న హక్కులను తొలగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేశారని,ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నా మోడీ సర్కారు నిరుద్యోగుల పాలిట ఉరితాడుగా మారాడని మండిపడ్డారు. జిల్లా కేంద్రానికి రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేస్తామని వాగ్దానాలు చేసి విస్మరించాలని, కనీసం ఇంజనీరింగ్ కాలేజీ, బీఈడీ కాలేజీ, లా కాలేజీ లేకపోవడం బాధాకరమని అన్నారు. జిల్లాలో సింగరేణి, జెన్కో పరిశ్రమలో ఉన్నప్పటికీ, వాటి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో తీవ్రంగా విఫలమయ్యారని ఆరోపించారు. సమాచార హక్కు చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల మీద గిరిజనుల మీద మహిళల మీద మైనార్టీల మీద రోజురోజుకు దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు వాగ్దానాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర రాష్ట్ర పాలకుల నిర్లక్ష్యం వల్లనే భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని, కారల్ మార్క్స్ కాలనీ, జవహర్ నగర్ కాలనీ, బాంబుల గడ్డ సిఆర్ నగర్, రాజీవ్ నగర్, శాంతినగర్ వాసులకు ఇంటి పట్టాలు కూడా ఇవ్వనటువంటి దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా పాలకులు నిర్లక్ష్యం వీడి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని పాత ఎర్ర చెరువులో గుడిసెలేసిన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, ఇంటి పట్టాలు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని పలిమెల, మహా ముత్తారం, మలహర్ రావు, మహాదేవపూర్ మండల కేంద్రాల్లో నివసిస్తున్న ప్రజలకు కనీసం ఇంటి పట్టాలు కూడా ఇచ్చినటువంటి స్థితి లేదన్నారు. పోడు సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పరిష్కరించని ఎడల దశల వారి సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంపేటి రాజయ్య, చెన్నూరు రమేష్, పోలం పెద్ద రాజేందర్, పార్టీ జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, గుర్రం దేవేందర్, చింతల రజనీకాంత్, సూదుల శంకరు, ఎస్. ప్రీతి, ఆతుకూరి శ్రీకాంతు తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి జీఎంను కలిసిన భూనిర్వాసితులు

నవతెలంగాణ-గణపురం



భూపాలపల్లి సింగరేణి జీఎంగా ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగా ఆయనను శనివారం కొండంపల్లి గ్రామ భూనిర్వాసితులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోతే కరుణాకర్‌రెడ్డి, సుంకరి సుధాకర్‌రెడ్డి, ఐలోని రామచంద్రారెడ్డి, కొండం బాల రాజేంద్రప్రసాద్‌రెడ్డి, మాదాడి నారాయణరెడ్డి, చిత్తారి దేవేందర్, గోలి దేవేందర్‌రెడ్డి, సుంకరి చంద్రారెడ్డి, చిత్తారి నాగరాజు, దాసరి మల్లయ్య, సుంకర సతీష్‌రెడ్డి, సులుగూరి రమణారెడ్డి, సుంకరి మాధవరెడ్డి, చిత్తారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పానీయాలకు బానిస కావొద్దు

ఎస్సై శ్రవణ్ కుమార్

నవతెలంగాణ-చిట్యాల



యువత మత్తు పానీయాలకు బానిసకావద్దని ఎస్సై శ్రవణ్‌కుమార్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా 150ఇళ్లను తనిఖీ చేసి, 30ద్విచక్ర వాహనాల పత్రాలను పరిశీలించి ఐదు నంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. సరైన ధ్రువ పత్రాలు లేని వాహనాలపై చలానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా అపరిచితులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 8712658124 కాల్ చేయాలని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకి దూరంగా ఉండాలని, గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామంలో సీసీటీవీ ఆవశ్యకతను వివరించి కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మైనర్లకి వాహనాలు ఇవ్వొద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిట్యాల సెకండ్ ఎస్సై శఖాన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు భూ నిర్వాసితుల వినతి


నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రంలోని తాడిచెర్ల ఉర చెరువు నుంచి ఖమ్మంపల్లి బ్రిడ్జి వరకు తారు రోడ్డును ధ్వంసం చేసిన టీఎస్ జెన్కో అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తాడిచెర్ల, కాపురం గ్రామాల భూ నిర్వాసిత హక్కుల సాధన కమిటీ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రవాణ సౌకర్యం కోసం ఆర్అండ్‌బీ శాఖ రోడ్డును లక్షలు వెచ్చించి వేసిన రోడ్డును మున్నాళ్ల ముచ్చటగా జెన్‌కో కంపెనీ తొలగించి ప్రజలకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. రోడ్డు వేయాలని స్థానికులు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోయారు. కార్యక్రమంలో తాడిచెర్ల కాపురం గ్రామాల జెన్కో భూ నిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసారపు రవి, ప్రధాన కార్యదర్శి తాండ్ర సంతోష్, సభ్యులు ఇందారపు ఎల్లయ్య, మాటూరి మల్లయ్య పాల్గొన్నారు.

ఓటరు సవరణ, తొలగింపు కార్యక్రమాన్ని పరిశీలించిన ఆర్డీవో

నవతెలంగాణ-గణపురం



మండలంలోని మైలారం గ్రామంలో ఓటరు సవరణ తొలగింపు కార్యక్రమాన్ని శనివారం భూపాలపల్లి ఆర్డీవో మంగీలాల్ పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లా కలెక్టర్, రాహుల్ శర్మ ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటరు నమోదు, సవరణ, తొలగింపు కార్యక్రమం నిర్వహించినట్లు అయిన తెలిపారు. మైలారం పోలింగ్ కేంద్రం పిఎస్ నెంబర్ 149 సందర్శించి 18ఏండ్లు నిండిన యువతి యువకులను గుర్తించి ఫారం-06ద్వారా తప్పనిసరిగా ఓటరు నమోదు చేయాలన్నారు. తప్పులు ఉన్నట్లయితే ఫాం-08 ద్వారా మృతి చెందిన వారిని, డబులు ఓటర్లను గుర్తించి ఫారం-07 ద్వారా తొలగించుటకు సిఫారసు చేయగలరని తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధురకవి లక్ష్మణ స్వామి. సూపర్వైజర్ వెంకటేష్ బి ఎల్ ఓ రంజిత్ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ఒక్కరోజు ఆదాయం రూ.4లక్షల95వేలు

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా శనివారం ఒక్కరోజు ఆదాయం నాలుగు లక్షల95వేల ఆదాయం వచ్చినట్టు దేవస్థాన ఈవో మారుతి, పర్య వేక్షకులు బుర్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తెల్లవారుజామున త్రివేణి సంగంలో స్నానం ఆచరించి దేవస్థానంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఇతర కార్యక్రమాలు చేపట్టడంతో పాటు టికెట్లు, లడ్డు, ప్రసాదాలు ఇతర కార్యక్రమాల ద్వారా ఈ ఆదాయం వచ్చినట్టు వారు తెలిపారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షణకు

ప్రత్యేక అధికారులను నియమించాలి

జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి



ధాన్యం కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లు, ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియపై రెవెన్యూ పంచాయతీరాజ్, విద్యా, మండల ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ... కేటాయించిన మిల్లుల్లో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పర్యవేక్షణకు ప్రతి మిల్లుకు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. ఆన్లైన్ చేయడంలో జాప్యం జరిగితే రైతులకు పేమెంట్స్ చెల్లింపు ఆలస్యం జరుగుతుందని, అందువల్ల ఆన్లైన్ చేయడంలో జాప్యం జరుగకుండా చూడాలని తెలిపారు. ఓపిఎమ్మెస్ ఎంట్రీ నూరు శాతం పూర్తి చేయాలని సూచించారు. రైతు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తేగానే ముందుగా ట్యాబ్‌లో ఎంట్రీలు నమోదులు పరిశీలించాలని తెలిపారు. రైతు వివరాలను వ్యవసాయ అధికారులు పక్కాగా నమోదులు చేయాలని సూచించారు. పేమెంట్స్ ప్రక్రియ పర్యవేక్షణకు తహసీల్దార్లను ప్రత్యేక అధికారులుగా నియమించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రావడం లేదని అలసత్వం వహించొద్దని, మనం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం ట్యాగ్ చేసిన మిల్లులకు రవాణా చేయాలని, రవాణాలో జాప్యం కావొద్దని తెలిపారు. కొనుగోలు ప్రక్రియపై ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలని, ప్యాడి క్లీనర్లు, తేమశాతం కొలిచే యంత్రాలు, తార్పాలిన్లు తదితర పరికరాలు కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉండాలని తెలిపారు. కుటుంబ సర్వే ప్రక్రియ గురించి మాట్లాడుతూ ఇంటింటి నుండి ఎన్యూమరేటర్లు సేకరించిన డేటాను రహస్యంగా ఉంచాలని తెలిపారు. సమాచారం బయటికి వెళ్ల కుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. పొరపాట్లుకు తావులేకుండా సర్వే చేయాలని సూచించారు. డేటా ఎంట్రీ జరుగుతున్న ప్రాంతంలోకి ఇతరులను అనుమతించొద్దని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సిపిఓ బాబురావు, డిపిఓ నారాయణరావు, డిఆర్డీఓ అవినాష్, డిఈఓ రాజేందర్ పాల్గొన్నారు.

బీజేపీ ప్రజా వ్యతిరేక కుట్రలను తిప్పి కొట్టాలి

ఒకే దేశం ఒకే ఎన్నిక అంటున్న కేంద్రం ఒకే కులానికి సమ్మతమేనా ?

కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మంద సంపత్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



దేశంలో బీజేపీ ప్రభుత్వం వనేషన్ వన్ ఎలక్షన్ పేరుతో దేశ ప్రజలను నిరంకుశ పాలన వైపు నడిపిస్తుందని, దేశ ప్రజల సమైక్యతకు కావాల్సింది వన్ క్యాస్ట్ వన్ నేషన్ అని , భారత రాజ్యాంగానికి మతోన్మాద శక్తుల నుంచి ప్రమాదం పొంచి ఉందని, రాజ్యాంగ రక్షణకు యువతరం నడుం బిగించాలని కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మంద సంపత్ పిలుపునిచ్చారు. శనివారం జయశంకర్ భూపాలపల్లిలో స్థానిక కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో కెవిపీఎస్ జిల్లా అధ్యక్షులు ఇసునం మహేందర్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశనికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రాచీన మనువాద సంస్కృతి సైదాంతిక భూమిక కలిగి ఉన్న ఆర్ఎస్ఎస్ కనుసనల్లోని బిజెపి రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి, అంబేద్కర్ ఆలోచనలను తుద ముట్టించటానికి కుట్రలు కుతంత్రాలు చేస్తుందని సామాజిక శక్తులు అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొస్తున్న ఆర్ఎస్ఎస్ బిజెపి అట్టడుగు వర్గాల హక్కులను కాలరాస్తుందన్నారు. ప్రశ్నిస్తే నేరంగా భావిస్తున్న రోజులని ప్రశ్నించిన మేధావులైన దబెల్కర్ పన్సారే కల్బుర్గి గౌరీ లంకేష్ వంటి మేధావులను 10ఏళ్ల కాలంలో సాంగ్ పరివార్ శక్తులు పొట్టన పెట్టుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యసభ స్థానాలలో రిజర్వేషన్లతో పాటు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని తద్వారా సామాజిక న్యాయానికి బాట వేయాలని కోరారు. ఎస్సీలలో క్రిమిలేయర్ పెట్టాలనే వాదనను ఆయన తిప్పి కొట్టారు.అనంతరం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ మాట్లాడుతూ... ఎక్కువమంది దళితులు వ్యవసాయ భూములు లేక అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని, గత ప్రభుత్వం తీసుకొచ్చిన దళితబంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం పథకం పేరు మార్చి రూ.12లక్షలు చెప్పి ఇస్తామని నేటికీ సంవత్సరం గడుస్తున్నా ఆ పథకానికి దేశ నిర్దేశాన్ని నిర్వహించడం లేదన్నారు. వెంటనే ఆర్థికంగా జీవించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతనివ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్, కమిటీ సభ్యులు చందు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు



ఏ ఒక్క కుటుంబం కూడా మిస్ కాకుండా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, సర్వే కోసం ఇండ్లకు వచ్చే ఎనుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. నేటి నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైన నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీ వార్డు నెంబర్. 1లో, ఎస్సీ కాలనీ, ఎక్సైజ్ కార్యాలయం వెనుక వీధిలో పర్యటించి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను పర్యవేక్షించారు. మొదటి రోజు వివరాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని ఎనుమరేటర్లను అడిగి తెలుసుకుని, ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు, ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ సర్వేలో భాగంగా ఈ నెల 8వ తేదీ వరకు ఇంటింటికి స్టిక్కరింగ్ వేయడం పూర్తి చేశామని శనివారం నుండి ప్రభుత్వం నిర్దేశించిన ఫారంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ మరియు కుల వివరాలను ప్రతి కుటుంబం నుంచి సేకరించి నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఈరోజు మొదటి రోజు కాబట్టి ఎనుమరేటర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా వివరాలను పొందు పరచాలని అన్నారు. దాదాపు 57కు పైగా అంశాల వివరాలను నమోదు చేయవలసి ఉన్నందున ఎనుమరేటర్ కు ఒక సహాయకులను నియమించుకుంటే బాగుంటదని సూచించారు. ప్రతి ఒక్క బ్లాకుకు ఒక ప్రత్యేక ఎనుమరేటర్ ఉండేలా జాగ్రత్తగా తీసుకోవాలని అన్నారు. అన్ని స్థాయిల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో తిరుగుతూ సర్వేలో ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సర్వే వలన ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా రూపొందించడానికి అవకాశం మెరుగవుతుందని, కాబట్టి ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తదితర వివరాలను తమ వద్ద ఉంచుకొని సర్వే కోసం వచ్చే ఎనుమరేటర్లకు అందించి వివరాలను నమోదు చేయించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ వెంట ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, తదితరులు ఉన్నారు.

ఏటూరునాగారం ఐటిడిఏ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వేకు ప్రజలందరూ సహకరించాలని అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు తెలిపారు. మండల కేంద్రంలో సమగ్ర సర్వే మొదలైంది. సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అన్యుమరేటర్లు చేపడుతున్న సర్వేను పరిశీలించారు. కుటుంబ యజమానులు వారి కుటుంబ వ్యక్తిగత వివరాలను సర్వేలో పూర్తిగా తెలపాలన్నారు. వారం రోజులుగా ఇంటింటా సర్వే లో ప్రభుత్వం రూపొందించిన పోస్టర్లు సర్వే సిబ్బంది అతికించి వెళ్లారు.

తాడ్వాయి : మండలంలోని 18గ్రామ పంచాయతీలో నిర్వహించిన కుటుంబ సర్వే ప్రక్రియను తాడ్వాయి తాసిల్దార్ బి గిరిబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ గిరిబాబు మాట్లాడుతూ ఆర్థిక సామాజిక రాజకీయ విద్య ఉపాధి కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న ఇంటింటా కుటుంబ సర్వేకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. సర్వే కోసం ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు వాస్తవ వివరాలతో కూడిన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఎన్యూమరేటర్లు పూర్తిస్థాయిలో బాధ్యతలను స్వీకరించి సర్వే పనులు నిర్వహించాలన్నారు. ఆయన వెంట డిప్యూటీ తాసిల్దార్ సురేష్ లు ఉన్నారు.

15 సీసీ కెమెరాల వితరణ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల ధర్మకర్త వ్యాపార రీత్యా హైదరాబాద్‌లో ఉంటున్న గణపురంకు చెందిన వ్యాపార అట్లూరి పావన రాజ్యలక్ష్మి, వెంకటలక్ష్మి నరసింహారావు దంపతులు శనివారం రూ.40వేలతో సీసీ కెమెరాలను ఎస్ఐ రేఖ అశోక్‌కు అందజేశారు. కోట గుళ్ల ఆలయం కోసం రూ.8వేలతో మూడు సీసీ కెమెరాలను ఆలయ కమిటీకి అందజేశారు. గణపురం గ్రామానికి 18సీసీ కెమెరాలను అందజేసిన పావన రాజ్యలక్ష్మి, వెంకటలక్ష్మి నరసింహారావు దంపతులకు గ్రామస్తుల ప్రక్షాళన కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ప్రత్యేక



ఓటరు నమోదు కేంద్రాల్లో తహసీల్దార్ పరిశీలన

నవతెలంగాణ-గోవిందరావుపేట



స్పెషల్ క్యాంపియన్ డేలో భాగంగా శనివారం మండలంలోని పలు ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను తాహసిల్దార్ సృజన్‌కుమార్ పరిశీలించారు. ముందుగా పసర గ్రామంలోని 69 నుండి 75పోలింగ్ బూత్ వరకు బూత్ లెవల్ అధికారుల పని తీరును చూసి బూత్ లెవెల్ అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి ఆదేశానుసారం 01/01/ 2025 నాటికి 18సంవత్సరాలు నిండిన యువతి యువకులందరూ ఓటరు నమోదు చేసుకోవాలని స్పెషల్ క్యాంప్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం కూడా ఈ నమోదు కేంద్రాలు పని చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేందర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాచినేని రాధాకృష్ణ మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రథమ సంవత్సరాన్ని పూర్తి చేసుకొని ద్వితీయ సంవత్సరంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి శనివారం నిరంతరాయంగా కొనసాగిస్తున్నామన్నారు. శనివారం పల్లకి సేవలు నిర్వహించగా భక్తులు పల్లకి సేవలో పాల్గొన్నారు. ప్రతి శని,ఆదివారాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, దాతలు ఆలయ కమిటీని సంప్రదించాలని సూచించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-ములుగు



లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు ఎండి చాంద్‌పాషా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పల్లె జైపాల్ రెడ్డి,జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్‌కుమార్, ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, మైనారిటీ జిల్లా నాయకులు కుత్బుద్దీన్, మండల యూత్ అధ్యక్షుడు కుక్కల నాగరాజు, పట్టణ యూత్ అధ్యక్షుడు అభినయ్ చారి, భిక్షపతి, రామకష్ణ, జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తికి ఘన స్వాగతం

నవతెలంగాణ-ములుగు



జాతీయ న్యాయ సేవల దినోత్సవ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనుటకు శనివారం జిల్లాకు హాజరైన హైకోర్టు న్యాయమూర్తి అనిశెట్టి లక్ష్మీనారాయణను గట్టమ్మ దేవాలయం వద్ద జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పి శభరిష్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం హై కోర్ట్ న్యాయమూర్తి గట్టమ్మ దేవాలయంను సందర్శించి, దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఎన్ వెంకటేష్, డీఎస్పీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ధనసరి సూర్య ఆర్థికసాయం

నవతెలంగాణ-తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం బయ్యక్కపేట్ గ్రామానికి చెందిన చందా లక్ష్మీనారాయణ ఇటీవల పంట పొలానికి పురుగుల మందు పిచికారి చేసి, అస్వస్థకు గురై మృతి చెందాడు. శనివారం మృతుడి కుటుంబాన్ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం దశదినకర్మకు ఆర్థిక సహాయం అందించారు. మృతుడు చందా లక్ష్మీనారాయణ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డ్ ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ అర్రేం లచ్చు పటేల్, తాడ్వాయి తాజా మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సుమన్‌రెడ్డి, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చేర్ప రవీందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీకాంత్, చర్ప స్వామి, కీసరి శ్రీను, సంధి రాజశేఖర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాముకాటుకు గురైన వ్యక్తికి పరామర్శ

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని నర్సాపూర్ (పిఏ) గ్రామానికి చెందిన నాలి రవివర్మ పాముకాటుకు గురై, మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల్లో వైద్యం చేస్తుండగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ పరామర్శించారు. అతనికి మెరుగైన వైద్యం అందించాలని స్థానిక వైద్య అధికారులను కోరారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ మాట్లాడుతూ గ్రామాల్లోని రైతులు పంట చేల కాడికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు వహించాలని, పొలాల వద్ద విష సర్పాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అర్రెం లచ్చు పటేల్, తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, నర్సాపూర్ మాజీ సర్పంచ్ మంకిడి నరసింహ స్వామి, తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్, నాయకులు గంట సాయిరెడ్డి, మంకిడి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాధితకుటుంబానికి వెంకన్న ఆర్థిక సాయం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



మండలంలోని తానేదార్‌పల్లి గ్రామానికి చెందిన రామయ్య ఇటీవల మరణించగా, శనివారం బాధిత కుటుంబాన్ని రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు, రూరల్ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు బెలిదే వెంకన్న, పార్టీ శ్రేణులు, గ్రామస్తులతో పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ముందుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేలో మద్దతుగా పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు సర్వేలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు మంతెన ఇంద్రసేనారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ మాచర్ల కుమారస్వామి, మాజీ సర్పంచ్ గాదె చంద్రయ్య, దుంపల పద్మారెడ్డి, ఆకుల క్రిష్ణంరాజు, దుంపల సురేష్, మాచర్ల బుచ్చయ్య, ఆకుల సుదర్శన్, చుక్క రమేష్, బండి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీను కుటుంబానికి కేసీఆర్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి



గత నెలలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న జనగామ జిల్లా పాలకుర్తి మండలం కొండాపురం గ్రామ శివారు మేకల తండాకు చెందిన లాకావత్ శ్రీను కుటుంబానికి శనివారం మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో రూ.3 లక్షలల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో చెక్కు అందించి మా కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జరుపుల బాలునాయక్, ధరావత్ మోహన్ గాంధీనాయక్, పాలకుర్తి మండల గిరిజన నాయకులు పాల్గొన్నారు.

రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సొప్పరి సోమయ్య ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణానికి చెందిన సొప్పరి సోమయ్యను రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఆది సాయన్న తెలిపారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతుసంఘం జిల్లా సమావేశంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి రాజయ్య మాజీ ఎమ్మెల్యే సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సొప్పరి సోమయ్య మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియ జేశారు. రైతాంగ సమస్యలపై పోరాడుతానని అన్నారు.

ఉపాధ్యాయులకు మిత్రమండలి సన్మానం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని నెల్లుట్ల గ్రామంలోని నెల్లుట్ల ఉపాధ్యాయ మిత్ర మండలి ఆధ్వర్యంలో శనివారం తాళ్లపల్లి ఫౌండేషన్ వారి సౌజన్యంతో తాళ్లపల్లి సురేష్ సహకారంతో నెల్లుట్ల సన్మాన కార్యక్రమం స్థానిక జడ్పీహెచ్ఎస్ నెల్లుట్ల పాఠశాలలో జరిగింది. గ్రామపంచాయతీ పరిధిలోని ఇటీవల పదోన్నతి పొందిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్ లందరికీ సుమారు 25 మంది గబ్బుట పీఎస్‌హెచ్ఎం సునంద, ఉపాధ్యాయులకు ఘనమైన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని జీడికల్ లో కొలువైన శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామచంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 14నుండి జరగబోయే బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం దేవస్థానంను సందర్శించి ముందస్తూ భద్రత ఏర్పాట్లు గురించి విద్యుత్ శాఖ డిఈ లక్ష్మినారాయణరెడ్డి, సిఐ శ్రీనివాస్‌రెడ్డి,ఎస్ఐ శ్రవణ్‌కుమార్ పరిశీలించడం జరిగింది. ఈకార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివకుమార్), పంచాయతీరాజ్ , ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఏఈ శంకరయ్య, దేవస్థానం ఈఓ వంశీ, దేవస్థానం చైర్మన్ మూర్తి, కాంగ్రెస్ నాయకులు, డైరెక్టర్లు, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్ నిర్మించి రైతులను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్



నవతెలంగాణ-బచ్చన్నపేట

సముద్రమట్టానికి అత్యంత ఎత్తైన ప్రదేశంగా బచ్చన్నపేట మండలం ఉండడంతో మండలం ప్రజలు అనేక ఇబ్బందులుపడుతూ సాగు, తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారని ఈ ప్రాంతంలో రిజర్వాయర్ నిర్మించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ డిమాండ్‌చేశారు. మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన బండకింది బాల నారాయణ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించగా కొత్తగా ఏర్పడిన మండల కమిటీ అనేక తీర్మానాలు చేశాడు.ఈ సందర్భంగా రెండవసారి సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా ఎన్నికైన బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ మండలంలో రిజర్వాయర్ లేక మండల ప్రజలు బోరుబావుల కింద పంటలు వేసుకుంటూ జీవనం గడుపుతున్నారని కానీ వరుసగా నాలుగు ఐదేళ్లుగా వర్షాలు సరిగా పడక బోరుబావులు ఎండిపోయి పంటలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మండలంలో సాల్వాపురం మనసానిపల్లి ప్రాంతంలో రిజర్వాయర్ని కట్టాలని మండలంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి ఉన్నత స్థితిలో తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

అనంతరం నూతనంగా ఏర్పడిన మండల కమిటీ పలు తీర్మానాలు చేశారు. మండల కేంద్రంలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యను అందుబాటులో కి తీసుకురావాల్సిన అవసరం ఉందని కోరారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని అప్డేట్ చేసిన ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు లేక వైద్యులులేక అరకొర సౌకర్యాలతో నైట్ డ్యూటీ డాక్టర్ లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నిరకాల సౌకర్యాలు కల్పించి డాక్టర్లను నియమించి మండల ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే బచ్చన్నపేట లోని గోపాల్ నగర్ 174 సర్వే నెంబర్ ప్రభుత్వ పేదలు వేసుకున్న గుడిసెలకు ప్రభుత్వం 120 గజాల స్థలం ఇచ్చి ఐదు లక్షల రూపాయల మంజూరు చేసి ఇందిరమ్మ ఇంటిని నిర్మించి ఇవ్వాలని 147 సర్వేనెంబర్ ప్రభుత్వం గతంలో పేదలకు ఇచ్చిన ప్రభుత్వ భూమిని కొంతమంది వెంచర్ చేసి ఆక్రమించుకొన్నారని అట్టి ప్రభుత్వ భూమిని ప్రభుత్వం సర్వే చేసి స్వాధీనం చేసుకోవాలని, ఆర్టీసీ బస్సు నోచుకుని గంగాపురం నాగిరెడ్డిపల్లి వన్నాన్పల్లి, సాగాపురం గ్రామాలకు వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు మిన్న లాపురం ఎల్లయ్య, రావుల రవీందర్‌రెడ్డి, బైరగోని బలరాములు, అన్నెబోయిన రాజు, తాడెం రాములు, ఇంజ ఎల్లయ్య, గోలకొండ ఈదమ్మ, లక్ష్మి ,కల్పన తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి దాతల అండ

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని వల్మిడి గ్రామానికి చెందిన నిరుపేదరాలు గంట పిచ్చమ్మ మృతి చెందడంతో శనివారం మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్, సభ్యులు పోతుగంటి నర్సయ్య, వీరమల్ల బాబయ్య, తండ మల్లయ్యలు మృతురాలి కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కడు పేదరికాన్ని అనుభవిస్తున్న పిచ్చమ్మ మరణంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో ఉందని, విషయాన్ని తెలుసుకున్న మహాత్మ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో రూ.7500లు ఆర్థికసహాయాన్ని అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వల్మిడి అధ్యక్షుడు నీరెడ్డి చంద్రయ్య, మోకాటి సైదులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

- అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలె త్తకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అ న్నారు. మండలంలోని విశ్వనాథపురం, ఇప్పగూడెం గ్రామాల్లో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వరిధాన్యం తేమశాతం, సన్నరకం, దొడ్డురకం ఎలా తెలుసుకోవాలని విషయమై కొనుగోలు సిబ్బందిని ప్రశ్నించారు. డిజిటల్ క్యాలిపర్ యంత్రం ఉపయోగించే విధానా న్ని పరిశీలించారు. సన్నవడ్లకు మద్దతు ధర రూ.2320తో పాటుగా అదనంగా రూ.500 బోనస్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. సన్నరకం, దొడ్డురకం వరిధాన్యం కొనుగోలు వేరు,వేరుగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. కొనుగోలు చేసిన వరి ధాన్యం బస్తాలపై కొనుగోలు కేంద్రం రిజిస్టర్ నెంబర్, క్రమ సంఖ్య, సన్న రకం, దొడ్డు రకం అనేది గన్నీసంచులపై ముద్రించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కేంద్రనిర్వాహకులు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా పకడ్బందీగా సాగుతున్న సమగ్ర సర్వే : కలెక్టర్ రిజ్వాన్‌బాషా







నవతెలంగాణ-జనగామ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వే జనగాం జిల్లాలో సమర్థవంతంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం కలెక్టర్ మున్సిపాలిటీలోని గణేష్ వాడ, పాత మీ సేవా కేంద్రం, 28వ వార్డ్ లో చిన్న మోరి వద్ద జరుగుతున్న సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. ఇందులో భాగంగా బ్లాక్ లోని ఒక ఇంటికి వెళ్లి...కుటుంబ సభ్యుల వివరాల నమోదు తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ఫారం నింపేటప్పుడు కోడ్ ప్రశ్నలకు తప్పనిసారిగా సమాధానం రాయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. సమగ్ర కుటుంబ వివరాలను ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఇతరులకు తెలియనివ్వమని స్పష్టం చేశారు. సర్వే ఫారం లో ఉన్న ప్రతి ప్రశ్నను చదివి ప్రభుత్వం సమగ్ర సమాచార సేకరణకై అందించిన బుక్ ను పరిశీలించి సరైన సమాధానంతో నింపాలన్నారు. ప్రతి ప్రశ్న చదువుతూ ఎన్యుమరేటర్స్ తో నింపించారు. పూర్తి చేసిన ఫారాలను అదే ఇంటి కుటుంబ యజమాని చేతుల మీదుగా కలెక్టర్ అందుకున్నారు. అనంతరం కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నెల 6 నుండి మొదలైన సర్వే లో భాగాంగా మొదటి మూడు రోజులు హౌస్ లిస్టింగ్ ప్రక్రియ బాగా నిర్వహిస్తున్నారన్నారు. ఎన్యూమరేటర్ లు బ్లాక్ లోని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం నిర్దేశించిన ఫారం ప్రకారం ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలను సేకరించాలన్నారు. ఎన్యూమరేటర్ లు చేస్తున్న సర్వే తీరును సూపరవైజర్ లు, స్పెషల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఫారంలో అడిగిన ప్రశ్న లకి ఎన్యూమరేటర్ లు సరిగ్గా వివరాలను సేకరిస్తున్నారా లేదా అలాగే ఎన్యూమరేషన్ బ్లాక్ లో ఉన్న అన్ని ఇళ్లను కవర్ చేస్తున్నారా లేదా అని స్పెషల్ అధికారులు పరిశీలించాలన్నారు. కలెక్టర్ వెంట జనగామ ఆర్డీఓ గోపిరామ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కుల గణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

పాలకుర్తి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఆదేశించారు. కులగణన సర్వే కార్యక్రమంలో భాగంగా శనివారం పాలకుర్తి, గూడూరు గ్రామాల్లో కులగనన సర్వే ప్రక్రియను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ మాట్లాడుతూ కులగనన సర్వే లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్వే పట్ల ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. సర్వే పత్రాల్లో పేర్కొన్న ప్రశ్నలన్నింటికీ స్పష్టమైన సమాధానాలు వచ్చేలా పూర్తి చేయాలని సూచించారు. సర్వేలో ఎలాంటి అనుమానాలు ఎదురైనా ఇన్చార్జిలను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ ఇన్చార్జి ఆర్డిఓ సుశీల, తహసిల్దార్ పి శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, ఎంఈఓ పోతుగంటి నర్సయ్య, డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి లతో పాటు సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

స్టేషన్‌ఘనపూర్ : సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా తప్పులకు తావివ్వకుండా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియను డివిజన్ కేంద్రంలో శనివారం పరిశీలించారు. గ్రామస్థాయి వార్డు నుండి మొదలుకొని బ్లాక్ స్థాయి వరకు పూర్తిస్థాయిలో సమాచార సేకరణ, నమోదును అత్యంత జాగ్రత్తగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. సర్వే నిర్వహణలో ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే వెంటనే నివత్తి చేసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సర్వేకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, సర్వే నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ కేంద్రీకరించిందని తెలిపారు. కాగా ఏలాంటి అలసత్వం వహించకుండా సమగ్ర కుటుంబ సర్వే సజావుగా, నిర్ణీత గడువులోపు పూర్తిచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి స్వరూపరాణి, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీఓ నర్సింగం, ఈఓ చుక్క లింగయ్య, ఏఈ యాసర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేతో అన్నివర్గాలకు మేలు : ఎమ్మెల్యే కడియం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

బలహీన, పేదవర్గాలకు సంక్షేమపథకాలు అందించాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే, కులగణన చేపట్టినట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని మోడల్ కాలనీలో సాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే సరళిని పరిశీలించారు. మోడల్ కాలనీలో ప్రజలకున్న సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో భిన్న విశ్వాసాలు, మతాలు నాటినుంచే ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే విభజించడమంటూ ప్రధాని మోడీ మాట్లాడిన తీరు అసంబద్ధమైనదన్నారు. సమగ్ర కుటుంబ సర్వేతో తెలంగాణ సమాజం ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ, అవకాశాలు, అలాగే కులగణనతో నియోజకవర్గాల పరిధిలో దామాషా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలనేది ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఇంటింటి సర్వేలో 150కుటుంబాల చొప్పున ఎన్యుమారేటర్లు, తగు సిబ్బందిని నియమించారని అన్నారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు, సబ్సిడీలు, సంక్షేమ పథకాలకు దూరంగా ఏవరైతే ఉన్నారో గుర్తించడం కోసం సర్వే, కులగణన చేస్తున్నట్లు పేర్కొన్నారు. లోకసభలో ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే 50శాతం పరిధి జనాభా దామాషా ప్రాతిపదికన సడలింపు చేస్తామని చెప్పినట్లు గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలు, ప్రతిపక్షాలు రాజకీయం చేయవద్దని, కులగణన, సమగ్ర కుటుంబ సర్వే సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ, డీపీఓ స్వరూపరాణి, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ విజయశ్రీ, ఈఓ లింగయ్య, బెలిదే వెంకన్న, మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, బూర్ల శంకర్, నీరటి ప్రభాకర్, సింగపురం వెంకటయ్య, పాషా, నీల గట్టయ్య, రజాక్, తెల్లాకుల రామక్రిష్ణ పాల్గొన్నారు.



ఆర్థికంగా నష్టపోయిన షాపు యజమానులను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలో విజయ షాపింగ్ మాల్ అగ్ని ప్రమాదంలో చుట్టు ప్రక్కల నష్టపోయిన దుకాణ షాపు యజమానులను ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాల యంలో కలెక్టర్ రిజ్వాన్‌భాషాని కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ జనగామ పట్టణంలో ఇటీవల విజయ షాపింగ్ మాల్‌లో షాక్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి విజయ షాపింగ్ మాల్ తోపాటు చుట్టుపక్కల ఉన్న శ్రీ లక్ష్మి షాపింగ్ మాల్ ఎస్సార్ బ్రదర్స్ బట్టల దుకాణం, కల్కిభగవాన్ బట్టల దుకాణం, లక్ష్మి టైలరింగ్, మగ్గం వర్క్, చందన బ్యాంగిల్స్ అండ్ ఫ్యాన్సీ స్టోర్ కాలి బుడిది అయిందన్నారు. జనగామ జిల్లాలో ఎన్నడులేని విధంగా అగ్ని ప్రమాదం జరిగిందని ఈఅగ్ని ప్రమాదం అదుపు చేయడానికి ఎంత ప్రయత్నం చేసిన మంటల ఉధృతి ఆగలేదన్నారు. సకాలంలో ఫైర్ సిబ్బంది వచ్చినప్పటికీ ఫైర్ ఇంజన్లు అందుబాటులో లేకపోవడం వల్ల మంటలను అదుపు చేయలేకపోయారని అన్నారు.

జనగామలో ఉన్న ఒక్క ఫైర్ ఇంజన్ ఎప్పటిదో పాతకాలం నాటిదన్నారు. ఇతర ప్రాంతాల నుంచి పెర్ ఇంజన్లు వచ్చే అప్పటికి జరగాల్సిన నష్టం పూర్తిగా జరిగిపోయిందని తెలిపారు. బాధి త వ్యాపారులందరిని వారినష్టం అంచనా వేసి ప్రభు త్వానికి నివేదించి వీరందరికీ విపత్తుల నిధి నుండి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించి మరల వ్యాపారులు కోలుకొని వారి వ్యాపారాలు సాగించు కునే విధంగా సహాయం అందించాలన్నారు.

అగ్నికి హవుతైన షాపులలో పనిచేసే కార్మికులను ఆదుకునే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష ప్రమాద బాధితులకు సంబంధించిన వివరాలను,సంబంధిత డిపార్ట్మెంట్ నుంచి వివరాలు సేకరిస్తున్నామని ప్రమాద సంబంధించిన నష్టం అంచనాను ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. అలాగే బాధితులకు ప్రభుత్వం వైపున సహకారం అందించుటకు సిఫారసు చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, వ్యాపారులు స్వర్గం శ్రీనివాస్, స్రవంతి, బెలిదే రాజశేఖర్, పిట్టల విశ్వనాథం, వీరమల్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ రాజకీయ విధానాలతో పోరాటాలు

- రంగరాయిగూడెంలో 12న మండల మహాసభ
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

సీపీఐ(ఎం) విధానాలే ప్రత్యామ్నాయమని, అలాంటి రాజకీయ విధానాలతో పోరాటాలు సాగిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో నవంబర్ 12న మండలంలోని రంగరాయిగూడెం గ్రామంలో జరిగే మండల మహాసభ సన్నాహక సమావేశం మండల కమిటీ సభ్యులు కత్తుల రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులు సీపీఐ(ఎం)పార్టీకి అనుకూలంగా ఉన్నాయని అన్నారు. బలమైన కార్మిక, కర్షక, రైతాంగ పోరాటాలు నిర్వహించడం ద్వారా పార్టీ ప్రజల మద్దతు పొందగల్గుతుందని అన్నారు. సీపీఐ (ఎం) నిరంతరం ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. గడిచిన మూడేండ్లకాలంలో పార్టీ చేసిన పోరాటాలను, భవిష్యత్తులో మూడేండ్లు ప్రజాఉద్యమాల్ని ఎలా సాగించాలనే అంశాలు, మండల సమగ్రతకు మండల మహాసభ మంగళవారం రంగరాయిగూడెం గ్రామంలో జరగనుందని, ప్రజలందరూ సహకరించి జయప్రదం చేయాలని కోరారు. మండల కేంద్రంలో అండర్ డ్రయినేజీ నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 16వార్డులో డ్రయినేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు.

రెవెన్యూ డివిజన్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో అస్తవ్యస్తంగా పాలన సాగుతుందని, మౌళికసమస్యలు ఎక్కడికక్కడ పేరుకుపోయాయన్నారు. సత్వరమే ప్రభుత్వం, అధికారులు స్పందించి సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయాలని, రేషన్ కార్డులు, పించన్లు అందించాలని, కాంగ్రెస్ పార్టీ ఏదైతే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేనిపక్షంలో ప్రజలందరినీ చైతన్యవంతం చేసి సీపీఎం (ఐ)ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కొడెపాక యాకయ్య, మండల కమిటీ సభ్యులు కుర్ర ఉప్పలయ్య, సిద్దుల సుదర్శన్, చిలుముల్ల భాస్కర్, అంజయ్య, దైద రాములమ్మ మంద మహేందర్, పొలాసు పరమేష్, తదితరులు పాల్గొన్నారు.



చేయూతనందించడమే లయన్స్ లక్ష్యం

నవతెలంగాణ-జనగామ



అవసరార్థులకు చేయూత నివ్వడం లయన్స్ లక్ష్యం అని లయన్స్ పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు అన్నారు. శనివారం ఉదయం లయన్స్ క్లబ్ జనగామ ఆబాదు ఆధ్వర్యంలో నర్మెట మండలంలోని హనుమంతపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన వితరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమాజంలోని అవసరార్థులకు సేవ చేద్దాం నినాదంతో 1917 లో స్థాపించిన లయన్స్ అంతర్జాతీయ స్వ చ్ఛంద సేవా సంస్థ విశ్వ వ్యాప్తంగా 210 దేశాలకు పైగా విస్తరించి కోట్లాది రూపాయల విలువ గల సేవలు సాలీనా లక్షలాది మందికి సేవ చేయడం జరుగుతున్నదన్నారు. క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ పి.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు పబ్బ చంద్రశేఖర్ ఆర్థిక సాయంతో నూతన అల్మరను వితరణ చేస్తూ హెచ్ఎం దూడల రమేష్ కు అలమర తాళం చెవిని ప్రధానం చేశారు.

ఈ సందర్భంగా పబ్బ చంద్రశేఖర్ ఆర్థిక సాయంతో చదువులో ఉత్తములైన విద్యార్థులకు నగదు బహుమతులు, విద్యార్థులందరికీ పెన్నులు, పెన్సిల్లు వితరణ చేశారు. తొలుత స్వాగతం తెలిపిన ప్రధానోపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ తాను ఏ పాఠశాలలో పనిచేసిన ఆ పాఠశాల అభివద్ధికి కోరిందే తడవుగా ఆర్థిక సాయం చేసి ప్రోత్సహించిన లయన్స్ క్లబ్ నాయకుడు పబ్బా చంద్రశేఖర్ సేవా నిరతిని కొనియాడుతూ అభినందించారు ఇంకా ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అరుణాచలం అనుభూతినిచ్చిన పాలకుర్తి

తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరే పెట్టాలి

ప్రముఖ రచయిత్రి బండి ఉష

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తిని చూస్తే అరుణాచలం దర్శించుకున్న అనుభూతి కలిగిందని ప్రముఖ రచయిత్రి బండి ఉష అన్నారు. శనివారం రచయిత్రి బండి ఉష పర్యాటక ప్రాంతాలైన పాలకుర్తి, వల్మిడి, బమ్మెర, గూడూరు గ్రామాల్లోని మందిరాలను దర్శించుకుని, చారిత్రక విశేషాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రచయిత్రి ఉష మాట్లాడుతూ పాలకుర్తి ప్రాంతం పర్యాటక కేంద్రానికి నిలయంగా మారిందన్నారు. ఈ ప్రాంతం మహాకవులకు, విద్యావేత్తలకు, కళాకారులకు పురుడుబోసిన గడ్డ అని కొనియాడారు. పాలకుర్తిలో పాల్కురికి సోమనాథుని స్మృతి వనం ఏర్పాటు చేసి భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. బమ్మెర పోతన మందిరాన్ని తిలకించి పోతన సాగుచేసిన వ్యవసాయ భూమిని పరిశీలించారు. పోతన సమాధిని సందర్శించారు. వలిమిడి శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఉష కుటుంబ సభ్యులకు కలిసి పాలకుర్తి ప్రాంతంలో గల పర్యాటక కేంద్రాలను సందర్శించారు. ఆమె వెంట దండ లక్ష్మణ్ రావు, లక్ష్మి, వెంకట నర్సయ్య, దేవస్థాన పూర్వ కార్యనిర్వహణ అధికారి దేవులపల్లి సదానందం, సోమనాథ కళా పీఠం అధ్యక్షులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, డాక్టర్ మార్గం లక్ష్మీ నారాయణ, మేరుగు మధుసూదన్, మాటేటి మహేశ్ కుమార్, మోకాటి కుమార్, గూడూరు నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను గాలికి వదిలేసిన అధికారులు

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చనపేట మండలంలో ఉన్న కట్కూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిన్నటి వంటి సమస్యలను ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల సందర్శించి స్థానికంగా ఉన్న ఇబ్బందులను విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి దండుగుల మురళీకృష్ణ మాట్లాడుతూ పాఠశాలలో సరైన వసతులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురైతున్నారని అన్నారు. పాఠశాలలో సరైన మరుగుదొడ్లు లేక అమ్మాయిలు,అబ్బాయిలు చా లా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

అలాగే మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఉండటం లేదనీ భోజనం తినలేని విధంగా ఉండటం ద్వారా విద్యార్థులు చాలా విధాలుగా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని అధికారులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులను ఏకంచేసి ధర్నాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రూరల్ మండల కార్యదర్శిగా రాముర్తి ఎన్నిక



నవతెలంగాణ-మహబూబాబాద్

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సీపీఐ(ఎం) మహబూబాబాద్ రూరల్ మండల కార్యదర్శిగా దుడ్డెల రామ్మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వెల్లడించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహబూబాబాద్ రూరల్ మండలం ఎనిమిదవ మహాసభ శుక్రవారం మహబూబాబాద్‌లో ఘనంగా జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం 9 మందితో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకున్నామన్నారు. కమిటీ సభ్యులుగా కుర్ర మహేష్, ఇస్లావత్ జోగ్య నాయక్, చేపూరి గణేష్, వెలిశాల సుధాకర్, నాగేల్లి సురేష్, చందా నరసింహారావు, డి బ్రహ్మం, బాలు నాయక్‌లు ఉన్నట్లు తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల కాలంలో రూరల్ మండలంలో అన్ని గ్రామాలలో పార్టీని విస్తరించేందుకు కృషి చేయాలని మహాసభ నిర్ణయించిందన్నారు. ఈమహాసభలను విజయవంతం చేసి నూతన కమిటీకి సహకరించిన జిల్లా నాయకత్వానికి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటింటి సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తొర్రూర్ ఆర్డీవో జి.గణేష్ అన్నారు. శనివారం మరిపెడ మండలంలో 48 గ్రామాలలో, మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కులగగణను ఇంటింటి సర్వేను నిర్వహించారు. ఎల్లంపేటలో తొర్రూర్ ఆర్డీవో జి.గణేష్ తనిఖీ చేశారు. వారితో కలిసి తహసిల్దార్ డి. సైదులు , మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి లు పాల్గొన్నారు. అబ్బాయిపాలెంలో ఎంపీడీవో పి.విజయ, పురుషోత్తమయ గూడెం గ్రామంలో ఎంపీఓ సోమ్లా నాయక్ సర్వే వివరాలను పరిశీలించారు. వివిధ గ్రామాల్లో జరిగిన సర్వే కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల యూనియన్ జిల్లా కన్వీనర్ దొంతు లెనిన్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత పొదుపులతోనే సాధ్యం..

ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాను

నవతెలంగాణ-మరిపెడ

ఆర్థిక అక్షరాస్యత సాధించాలంటే పొదుపులతోనే సాధ్యమని ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో ప్రగతి సేవాసమితి ఆధ్వర్యంలో మహిళలకు, రైతులకు పొదుపు సంఘాల ఏర్పాటు పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వయసు, లింగ బేధం లేకుండా మహిళలు, రైతులు, కార్మికులు, కూలీలు తదితర రంగాల్లో ఉన్నవారందరూ పొదుపు చేసుకొని సంఘాలుగా ఏర్పడి ధీమాగా ఉండాలన్నారు. ప్రస్తుత కాలంలో నిరుపేద, పేద, మధ్యతరగతి కుటుంబంలో కనీస అవసరాలకు అనుగుణంగా ఉండాలంటే పొదుపు ఎంతో అవరమన్నారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవాసమితి మరిపెడ మడల కో-ఆర్డినేటర్ ఐనాల పరశురాములు, దంతాలపల్లి మండల కో-ఆర్డినేటర్ మద్దిరాల అఖిల్, అబ్బాయిపాలెం విలేజ్ కో-ఆర్డినేటర్ జినక సువార్త, తానంచర్ల కో-ఆర్డినేటర్ సీత వీరభద్రం, రాంపురం కో-ఆర్డినేటర్ బందు పరశురాములు, గాలివారిగూడెం కో-ఆర్డినేటర్ ఈదుల మహేశ్వరి, గిరిపురం కో-ఆర్డినేటర్ పెద్దబోయిన కుమారస్వామి, బురహాన్ పురం కో- ఆర్డినేటర్ గుగ్గిల గంగాభవాని, ఎల్లంపేట కో-ఆర్డినేటర్ ఆలేటి వంశీ, గాలివారిగూడెం మాజీ సర్పంచ్ ఏడెల్లి రాములు, అబ్బాయిపాలెం గ్రామస్థులు జినక కష్ణమూర్తి, జె.రామన్న, జినక సోమక్క, జిన్న మైసయ్య, ఎర్ర వెంకన్న, జంపయ్య, మేస్త్రి వెంకయ్య, పోలేపంగు ఎల్లయ్య, పడిశాల పద్మ, ఈదురు ప్రభాకర్, బిరోల్ వెంకటమ్మ తదితర మహిళలు, రైతులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై ఎబీఎస్‌ఎఫ్ నిరంతర ఉద్యమాలు

నవతెలంగాణ-నర్సంపేట

విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై ఎబీఎస్ఎఫ్ నిరంతర ఉద్యమాలు చేపడుతుందని ఎబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. శనివారం పట్టణంలోని భద్రకాళి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎబీఎస్ఎఫ్ 15వ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఎబీఎస్ఎఫ్ మహాత్మ జ్యోతిరామ్ పూలే, బీఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంలో స్థాపించబడిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల విద్యార్థుల, విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై పోరాటాలు చేపట్టి అనేక విజయాలు సాధించిందన్నారు. భవిష్యత్‌లోనూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎబీఎస్ఎఫ్ డివిజన్ నాయకులు ప్రశాంత్, శ్రీకాంత్, ప్రసాద్, రఘు, శ్రీధర్, మురళి, రమేష్, రవీందర్, కృష్ణ, శ్రీనివాస్, కావ్య, శ్రీఅనిత, భాగ్యశ్రీ, స్వప్న, మమత తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు తోట లక్ష్మీనారాయణ (80) అనారోగ్యంతో మరణించగా శనివారం విక్టరీ వాకర్స్ పరపతి సంఘం సభ్యులు లక్ష్మీనారాయణ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈసందర్భంగా పరపతి సంఘం అధ్యక్షుడు జూలూరి గంగాధర్ మాట్లాడుతూ లక్ష్మీనారాయణ ఉపాధ్యాయ వత్తిలో కొనసాగుతూ ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారన్నారు. ఈకార్యక్రమంలో పరపతి సంఘం సభ్యులు సంజీవరావు అనిల్ కుమార్, ప్రభాకర్, రవి, రమేష్,రఘుపతి, శశిధర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండల కేంద్రం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలకు లయన్స్ క్లబ్ హన్మకొండ ట్రై సిటీ క్లబ్ ఆధ్వర్యంలో శానిటరీ ప్యాడ్స్ థర్మల్ స్క్రీనర్, వేయింగ్ మిషన్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ హన్మకొండ ట్రై సిటీ క్లబ్ జిల్లా పీఆర్‌వో కటంగోరు రాంగోపాల్ రెడ్డి, జోనల్ చైర్మన్ గుండా వాసుదేవ్, పెట్లోజు సురేష్ బాబు ట్రై సిటీ క్లబ్ ప్రెసిడెంట్ (రోళ్ళకల్ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం) పాల్గొని మాట్లాడారు. బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. విద్యార్థినిలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఎలాంటి సమస్యను అయిన మనసులో దాచుకోకుండా తమ టీచర్లతో పంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా, సీఆర్‌టీలు ఎమ్మార్సి స్టాఫ్ గారె జయరాజ్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఓటరు నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-చెన్నారావుపేట

గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకుల ఓటు హక్కు కోసం ప్రత్యేక ఓటరు నమోదు కార్యమాన్ని అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, చెన్నారావుపేట తహసిల్దార్ ఫణికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలం లోని పలు గ్రామాలలోని పోలింగ్ బూత్ లలో బూత్ లెవెల్ ఆఫీసర్లు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, చెన్నారావుపేట తహసిల్దార్ ఫణికుమార్ మాట్లాడారు శనివారం, నేడు ఆదివారం రెండు రోజులపాటు గ్రామాలలోని పోలింగ్ బూత్‌లలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందన్నారు. 18 ఏళ్ల నిండిన యువతీ యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ సూపర్ వైజర్లు మహమ్మద్ రషీద్, భూక్య మమత, మహమ్మద్ అంజద్ ఖాన్, డ్యాగల రాజు, బూత్ లెవల్ ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు సన్మానం..

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ అధ్యక్షులు చింతల సురేష్ ఆధ్వర్యంలో లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్ జ్ఞాపకార్థం జాతీయ న్యాయ సేవా దినోత్సవం శనివారం మాటేడులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొర్రూర్‌లో సేవలందిస్తున్న న్యాయవాదులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రుర్ టీచర్స్ చార్టర్ అధ్యక్షులు సూరం ఉపేందర్‌రెడ్డి, పూర్వపు అధ్యక్షులు టీచర్స్ క్లబ్ డయాబెటిక్ ప్రెసిడెంట్ రాయిపెల్లి యాకయ్య, బాతుక బుచ్చిరామయ్య, తోట రమేష్, చింతల రామన్న తదితరులు పాల్గొన్నారు.



రెండోదశ సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం..

ఎంపీడీవో పరిశీలన



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

రెండోదశ సమగ్ర కుటుంబ సర్వే శనివారం ప్రారంభం అయింది. మండలంలోని చర్లపాలెం గ్రామంలో ఎంపీడీవో నర్సింగరావు పరిశీలించారు. కుటుంబ వ్యక్తిగత వివరాలను గణకులు(ఎన్యూమరేటర్లు) సేకరిస్తున్నారు. వృత్తి, వ్యాపార, ఉద్యోగాల కోసం స్వగ్రామంలోని ఇల్లు వదిలి దూరప్రాంతాల్లోని పట్టణాలు, నగరాల్లో నివసించే వారికి రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఒక కుటుంబం ప్రస్తుతం ఎక్కడ నివసిస్తుంటే అక్కడే గణకుల వద్ద తమ వివరాలను నమోదు చేయించుకునే అవకాశమిచ్చింది. ఆధార్ కార్డులో చిరునామా ఉన్న చోటికి, సొంతింటికి, స్వగ్రామానికి వెళితేనే కుటుంబ వివరాలు నమోదు చేస్తారనే అపోహ వద్దని రాష్ట్ర ప్రణాళికశాఖ సూచించింది. కుటుంబ సభ్యుల వ్యక్తిగత ఆధార్, సెల్‌ఫోన్ నంబర్లు, ప్రశ్నపత్రంలో అడిగిన వివరాలన్ని తెలపాలన్నారు.

ఎమ్మెల్యే మురళీనాయక్‌తోనే మానుకోట అభివృద్ధి

ప్రజల శ్రేయస్సు, మానుకోట అభివృద్ధే తన లక్ష్యం

బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి శంతన్ రామరాజు



నవతెలంగాణ-మహబూబాబాద్

మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు అన్నారు. ఎమ్మెల్యేగా నామినేషన్ వేసి సంవత్సరం అయిన సందర్భంగా శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మురళీ నాయక్‌కు పూలమొక్కను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ పదేళ్ల విధ్వంసపు పాలనకు చమరగీతం పాడుతూ మానుకోట ప్రజలు మురళీ నాయక్‌ను ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయని మురళీనాయక్ అహర్నిశలూ కష్టపడుతూ ప్రజల శ్రేయస్సు, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ తనను ప్రజా ప్రతినిధిగా ఎన్నుకున్నందుకు మానుకోట ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు. తనను నమ్ము కున్న జనం కోసం అనుక్షణం పని చేస్తూనే ఉంటా నన్నారు. రాబోయే రోజుల్లో మానుకోటకు స్వర్ణ యుగం తెస్తానని పునరుద్ఘాటించారు. ఈకార్యక్ర మంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహబూ బాబాద్ పార్లమెంట్ కన్వీనర్ దరంసోత్ నారాయ ణ్‌సింగ్, కొండి సాయికిరణ్‌లు పాల్గొన్నారు.

కుటుంబ వ్యక్తిగత వివరాల సర్వే ప్రారంభం..



రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్

నవతెలంగాణ-తొర్రూరు

రెండోదశ సమగ్ర కుటుంబ సర్వే శనివారం నుండి ప్రారంభమయిందని రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ వ్యక్తిగత వివరాలను గణకులు(ఎన్యూమరేటర్లు) సేకరిస్తారు. వృత్తి, వ్యాపార, ఉద్యోగాల కోసం స్వగ్రామంలోని ఇల్లు వదిలి దూరప్రాంతాల్లోని పట్టణాలు, నగరాల్లో నివసించే వారికి రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. ఒక కుటుంబం ప్రస్తుతం ఎక్కడ నివసిస్తుంటే అక్కడే గణకుల వద్ద తమ వివరాలను నమోదు చేయించుకునే అవకాశమిచ్చిందన్నారు. ఆధార్ కార్డులో చిరునామా ఉన్న చోటికి, సొంతింటికి, స్వగ్రామానికి వెళితేనే కుటుంబ వివరాలు నమోదు చేస్తారనే అపోహ వద్దని రాష్ట్ర ప్రణాళికశాఖ సూచించిందన్నారు. సభ్యుల వ్యక్తిగత ఆధార్, సెల్‌ఫోన్ నెంబర్లు, ప్రశ్నపత్రంలో అడిగిన వివరాలని తెలపాలని, ఆధార్, రేషన్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు పాసుపుస్తకం వంటివి అందుబాటులో ఉంచుకుంటే సర్వే కోసం వచ్చిన గణకులకు త్వరగా సమాచారం ఇవ్వవచ్చని వారు తెలిపారు.

ఇంటి నెంబరు, యజమాని పేర్ల నమోదు పూర్తి..

ఇంటి నెంబర్, యజమాని పేరు నమోదు సర్వే ఈనెల 6 నుంచి 8 వరకు పూర్తిచేశారని ఒక్కో గణకుడికి 150 నుంచి 175 ఇండ్ల దాకా కేటాయించడంతో వీటి నెంబర్ల నమోదుకు బుధ, గురు, శుక్రవారాల వరకు ప్రభుత్వం సమయం ఇచ్చిందన్నారు. అక్కడక్కడా కొన్ని ఇండ్లు మిగిలాయి. వాటి వివరాల నమోదు శనివారం పూర్తిచేస్తారు. వీటి ఆధారంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రతి కుటుంబంలోని సభ్యులందరి సమగ్ర వివరాల నమోదును ఈనెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. అన్నారు. ఇప్పటికీ అన్ని వార్డులలో ప్రక్రియ వేగవంతం చేశామన్నారు. మీ వార్డుకు వచ్చిన ఎన్యూమరేటర్స్ కూ సహకరించాలని వాళ్ల అడిగిన ప్రతిదీ అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలి

చైర్మన్ తిరుపతిరెడ్డిని సన్మానించిన వ్యాపారులు



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు చేపట్టాలని స్థానిక వ్యాపారులు, వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కందగట్ల సోమశేఖర్ కోరారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరులో వ్యవసాయ మార్కెట్‌ను అభివృద్ధి చేయాలని, రైతులు పండించిన అన్ని ధాన్యాలు కొనుగోలు చేసే విధంగా ఏర్పాటు చేయాలని వారు కోరారు. స్పందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి తప్పకుండా వ్యవసాయ మార్కెట్‌ని అభివృద్ధి చేసే విధంగా పనులు చేపడుతానని హామీ ఇచ్చారన్నారు. ఈకార్యక్రమంలో వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పద్మం యాదగిరి, సలహా కమిటీ సభ్యులు కూరపాటి సోమయ్య, వనం మోహన్, గాంచి మోహన్, జి.ఆడెపు స్వామి, ప్రజాపత్ ప్రకాష్, ప్రజాపతి తాగారాం, ఎనగందుల మురళీ, ఆర్‌పీ శంకర్, కేవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల11 నుండి 14 వరకు జరిగే జోనల్ గేమ్స్‌ను విజయవంతం చేయాలి

ప్రారంభోత్సవానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, ఎంపీ బలరాంనాయక్‌లు రాక

విలేకరుల సమావేశంలో భద్రాద్రి జోనల్ జడ్వో స్వరూప





నవతెలంగాణ -మరిపెడ

భద్రాద్రి 4వ జోన్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరు జిల్లాల జోనల్ గేమ్స్ ఈనెల 11 నుండి 14 వరకు నిర్వహించనున్నట్లు ఈజోనల్ గేమ్స్‌ను విజయ వంతం చేయాలని భద్రాద్రి జోనల్ జడ్వో స్వరూప కోరారు. శనివారం ఆమె మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో గేమ్స్ నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ ప్రకటించారు. అనంతరం స్పోర్ట్స్ కు సంబంధించిన ఏర్పాట్లు, కమిటీలు, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జోనల్ గేమ్స్‌కు మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ ఐదు జిల్లాల్లోని 11 టీజీఎస్ డబ్ల్యూఆర్ గురుకుల పాఠశాలలకు చెందిన 935 బాల బాలికలు ఈగేమ్స్‌లో పాల్గొననున్నట్లు తెలిపారు. క్రీడా కారులు, వారితో పాటు వచ్చిన స్టాఫ్ కు వసతులు కల్పించేందుకు ఐదు జిల్లాల్లోని గురుకుల పాఠశాలలకు చెందిన భోధన సిబ్బందితో కూడిన 15 కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలి పారు. ఈ గేమ్స్ మూడు విభాగాల్లో అండర్-14, అండర్-17, అండర్-19 జరుగుతాయని, ఇండోర్, ఔట్‌డోర్, అథ్లెటిక్ క్రీడలు నిర్వహించనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. గేమ్స్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథులుగా రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచ ంద్రునాయక్, మానుకోట ఎంపీ పోరిక బలరాం నాయక్, సోషల్ వెల్ఫేర్ కార్యదర్శి అలుగు వర్షిణి, కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్, స్థానిక ప్రజాప్ర తినిధులు, అధికారులు, హాజరుకానున్నట్లు తెలి పారు. ఈసమావేశంలో ప్రిన్సిపాల్ దయాకర్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, భోధనా సిబ్బంది పి.శ్రీనివాసులు, వి.రవి, వెంకటేశ్వరరావు, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ కీలకమైనది

వికాస్ డిగ్రీ కళాశాల చైర్ పర్సన్ బిక్కి ఇందిరా వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-మహబూబాబాద్

వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని దాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని వికాస్ డిగ్రీ కళాశాల చైర్‌పర్సన్ బిక్కి ఇందిరా వెంకటేశ్వర్లు అన్నారు. వికాస్ డిగ్రీ జూనియర్ కళాశాలలో నూతన విద్యార్థుల ఆహ్వాన దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి అధ్యక్షులుగా వికాస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు వ్యవహరించగా ముఖ్యఅతిథిగా సైకాలజిస్ట్ డాక్టర్ ఉమ్మ గాని అరుణ్ కుమార్ హాజరయ్యారు చైర్‌పర్సన్ బిక్కి ఇందిరా మాట్లాడారు. తల్లిదండ్రుల గురువుల ఆశీస్సులతో వారి మార్గదర్శకత్వంలో ఎదగాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు ఈ విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని ఒడిదుడుకులను ఆటుపోటులను ఎదుర్కొంటూ మీ గమ్యానికి చేరాలన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈకార్యక్రమంలో డాక్టర్ అరుణ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ జి. వీరయ్య అధ్యాపకులు ఎస్.వీరన్న ఆసియా, సునీత, నీలం వెంకన్న, సీహెచ్.వెంకన్న, సీహెచ్.వెంకటేష్, యుగంధర్, బి.నరేష్, రాజు, విజయ్, నాగ, కిషన్, సారంగంలు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ న్యాయసేవా దినోత్సవం..

న్యాయవాదులకు సన్మానం..

నవతెలంగాణ-తొర్రూరు

లీగల్ సర్వీసెస్ అథారిటీస్ జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అఫ్ తొర్రూర్ టీచర్స్ అధ్యక్షులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చింతల సురేష్ తన సహచర క్లబ్ సభ్యులతో కలిసి పట్టణ కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో సేవలందిస్తున్న అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బండపల్లి వెంకన్, న్యాయవాదులు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ రాజు, వల్లపు మధుసూదన్, వల్లపు మహేష్, కల్వకొలను జనార్దన్‌రాజు, జూనియర్ న్యాయవాది, మహిళా న్యాయవాది అయిన విజయ తదితర న్యాయవాదులను సన్మానించారు. ఈ సందర్భంగా బండపల్లి వెంకన్న మాట్లాడుతూ న్యాయవాదులను సన్మానించడం అనేది ప్రజలకు సేవలు అందించే న్యాయవ్యవస్థనే సన్మానించడమేనన్నారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రుర్ టీచర్స్ చార్టర్ అధ్యక్షులు సూరం ఉపేందర్ రెడ్డి , పూర్వఅధ్యక్షులు టీచర్స్ క్లబ్ డయాబెటిక్ ప్రెసిడెంట్ రాయిపెల్లి యాకయ్య, బాతుక బుచ్చిరామయ్య , తోట రమేష్, చింతల రామన్న తదితరులు పాల్గొన్నారు.



చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సివిల్ కోర్టు జడ్జి మట్టా సరిత



నవతెలంగాణ-తొర్రూరు

బాలికలు ప్రాథమిక దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని స్థానిక జూనియర్ సివిల్ కోర్టు జడ్జ్ మట్ట సరిత అన్నారు. శుక్రవారం రాత్రి పట్టణ కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, అంతేకాకుండా బాలికలు తమను తాము రక్షించుకునేందుకు రాజ్యాంగం వారికి అనేక హక్కులు, రక్షణలు కల్పించిందన్నారు. బాలికలకు ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే అత్యవసర సాయం కోసం 1098 నెంబర్‌కు డయల్ చేస్తే సంబంధిత అధికారుల నుండి రక్షణ పొందవచ్చన్నారు. అనంతరం విద్యలో రాణిస్తున్న పలువురు బాలికలకు జడ్జి మట్ట సరిత బహుమతులు అందించి అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

ఉనికి కోసమే బీఆర్ఎస్ నాయకుల తాపత్రయం

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్



నవతెలంగాణ-తొర్రూరు

పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు ఉనికి కోసమే తాపత్రయ పడుతున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ అన్నారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యే యశస్వినీరెడ్డిని విమర్శించే అర్హత లేదన్నారు. గత 15 సంవత్స రాలుగా జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమంటున్న బీఆర్ఎస్ నాయకులు గత 15 సంవత్సరాలుగా జరిగింది అభివృద్ధి కాదు అవినీతి, అరాచకమని ప్రజలు బహిరంగంగా తేల్చి చెప్పారని, ప్రజా తీర్పు ఇచ్చిన ఇంకా ఉనికి కోసం అవాకులు, చెవాకులు పేలుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

జాతీయస్థాయి హాకీ క్రీడకు ఎంపికైన ఉమేష్‌కు సన్మానం..



నవతెలంగాణ-బయ్యారం:

ఇటీవల సంగారెడ్డి జిల్లాలో జరిగిన 68వ ఎస్‌జీఎఫ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్ అండర్-17 విభాగంలో మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన పిల్లల ఉమేష్ జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. ఈనెల నవంబర్ 22 నుంచి 27 తేదీలలో హర్యానాలో జరుగబోయే జాతీయ స్థాయి టోర్నమెంట్ లో పాల్గొనబోతున్న సందర్భంగా శనివారం కళాశాల ప్రిన్సిపాల్ ఎండి.రహీమ్ హుస్సేన్ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థి ఉమేష్, పీడీ రవీందర్‌లను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

అమరవీరులకు విప్లవ జోహార్లు.

నవతెలంగాణ - కురవి

బంచరాయితండ గ్రామపంచాయతీలో కామ్రేడ్ హచ్చన్న స్తూపం దగ్గర సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు తావు అధ్యక్షతన సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్‌కే.బాబన్న శనివారం జెండా ఆవిష్కరించారు. అనంతరం కామ్రేడ్ లింగన్న స్తూపం దగ్గర వెంకన్న అధ్యక్షతన పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ జెండా ఆవిష్కరించారు. ఈయొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె మదార్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర నాయకులు పాపన్న, భాస్కర్, కోబల్, సుక్కి, బొజ్జ, సుగుణి తదితరులు పాల్గొన్నారు.

హాకీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-తొర్రూరు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్-17 గర్ల్స్ 68వ రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థినిలు ఎంపిక అయినట్లు ప్రిన్సిపల్ పి.శైలజ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థినిలు ఎ.సంజన, బి.రేవతి, ఎన్.శ్రావిక, మేఘన, మానస, 9వ తరగతి విద్యార్థిని బి.సుస్మిత లు ఎంపికైనట్లు తెలిపారు. ఈపోటీలు ఈనెల 11 నుండి 13 వరకు నిజామాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనన్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు మా పాఠశాల విద్యార్థినిలు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కళాశాల పీడీ ఉమ, పాఠశాల పీఈటీ కళ్యాణి, ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను అభినందించారు.

క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించాలి

వైద్యాధికారి మానస



నవతెలంగాణ-పెద్దవంగర:

క్యాన్సర్ వ్యాధిని తొలి దశలోనే గుర్తిస్తే చికిత్స సులభతరం అవుతుందని వైద్యాధికారి మానస అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నవంగర కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలోని విద్యార్థులకు క్యాన్సర్ కారకాలు, వాటి రకాలపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ప్రత్యేకాధికారి గంగారపు స్రవంతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్ తో కలిసి మాట్లాడారు. క్యాన్సర్ వ్యాధిని ఎలా గుర్తించాలో అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ జనరల్ సెక్రెటరీ ఏదునూరి రేణుక, కోశాధికారి రాపోలు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా కుటుంబ సర్వే



నవతెలంగాణ- దంతాలపల్లి

మండలంలో శనివారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న పనితీరును ఎంపీడీవో వివేక్రమ్ పరిశీలించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లా డుతూ మండలంలోని 17 గ్రామ పంచా యతీలో ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి కుటుంబ యజమాని వివరాలను తీసుకొని ఆఇంటికి స్టిక్కర్లను అతికించాలని, సాయంత్రం వరకు వివిధ శాఖల ఉద్యోగులు సిబ్బంది స్టిక్కర్లు అంటించగా మధ్యాహ్నం నుంచి స్పెషల్ గ్రేడ్ టీచర్లు విధుల్లో పాల్గొని ఇంటింటికి వెళ్లి వివరాలను నమోదు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అప్సర్ పాషా, పంచాయతీ కార్యదర్శి సుజన, కారోబార్ వెంకన్న, ఎన్యుమరేటర్లు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
ఆదివారం నవంబర్ 10, 2024

సింగరేణి పాఠశాల విద్యార్థుల వైజ్ఞానిక సందర్శన యాత్ర

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి పాఠశాల 9,10 తరగతుల విద్యార్థులు శనివారం వైజ్ఞానిక సందర్శన యాత్రకు వెళ్లారు. సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ శ్రీనివాస ఆధ్వర్యంలో విద్యార్థులు జిల్లా కేంద్రంలోని సింగరేణి 10మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ను సందర్శించారు. భౌతిక శాస్త్రంలో విద్యుత్ ఉత్పాదనకు అవసరమైన విషయ పరిజ్ఞానాన్ని ఈ వైజ్ఞానిక సందర్శన యాత్ర ద్వారా విద్యార్థులు తెలుసుకోవడం జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ కావూరి మారుతి తెలిపారు.

18 ఏండ్లు నిండిన వారందరూ ఓటరు నమోదు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు



18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం తెలిపారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం 2025 లో భాగంగా 01.01.2025 నాటికి 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవడానికి శనివారం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపుల్లో నూతన ఓటరు నమోదుకు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు సరి చేయుట, మరణించిన వ్యక్తుల వివరాలు తొలగించడంతో పాటు ఈ ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నివాసాన్ని మారిన ప్రతి ఓటరు జాబితాలో మార్పుకు దరఖాస్తు చేసుకోవడానికి ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం స్పెషల్ క్యాంపెన్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు.

చింతలకుంట చెరువులో మట్టి అక్రమ తవ్వకాలు

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలోని కాపురం రెవెన్యూ శివారులో గల చింతలకుంట చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు గత రెండు రోజులుగా జోరుగా సాగుతున్నా రెవెన్యూ, పంచాయతీ, ఇరిగేషన్ అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ అధికారుల అనుమతులు లేకుండానే అడ్డుఅడుపు లేకుండా పరిమితికి మించి నాలుగైదు ఫీట్ల లోతుగా గోతులు జేసిబితో అక్రమ మట్టి తవ్వకాలు చేపట్టి ట్రాక్టర్ల ద్వారా ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి వెంచర్ కోసం తరలిస్తున్నారు. ఈ అక్రమ మట్టి తవ్వకాలు చేపట్టడంతో భవిష్యత్‌లో మత్స్యకారులు, పశువులు గోతుల్లో పడి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. గతంలో పెంజరువు, ఈదుల చెరువుల్లో ఇలాంటి గోతులు తీయడంతో ప్రమాదాలు జరిగిన సంఘటలున్నాయి. ఈ అక్రమ మట్టి తవ్వకాలపై రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులను నవ తెలంగాణ వివరణ కోరగా తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. అక్రమంగా చెరువుల్లో మట్టి తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పలు గ్రామాల్లో సర్వేను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని సూరారం గ్రామంలో చేపట్టిన కులగణన ఇంటింటి సర్వే కార్యక్రమంలో శనివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చల్లా రమేష్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్పెషల్ అధికారి ఎంపీఓ ప్రసాద్, పంచాయితీ కార్యదర్శి అంజలిరెడ్డి, ఎంపిటిసి మడక తిరుమల ప్రతాపరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి మహేష్, మండల ప్రధాన కార్యదర్శి యూత్ ముక్తేశ్వర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లా చిన్నన్న పాల్గొన్నారు



కాలేశ్వరంలో నిర్వహించిన కుల గణన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాబు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమములో కాళేశ్వరం గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, కారోబార్ పాల్గొన్నారు.

మహాదేవపూర్‌లో చేపట్టిన కుటుంబ సర్వేలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోట సమ్మయ్య, మైనార్టీ నాయకులు సెంషీర్, కాంగ్రెస్ నాయకులు నాగరాజు అధికారులతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రలాద్ రాథోడ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ పాల్గొని సర్వే నిర్వహిస్తున్నారు.

మహాదేవపూర కాటారం, పలిమేల, మహాముత్తారం, మలహర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సర్వేకొచ్చిన అధికారులకు సిబ్బందికే సహకరించాలని మహదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాబు తెలిపారు.

పలు శుభాకార్యాలకు హాజరైన గుడాల శ్రీనివాస్

ఓ బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మండలంలోని ఎడపల్లి గ్రామంలో చేకూర్తి రామయ్య- రాజమ్మ కుమారుని వివా హానికి, సూరారం గ్రామంలో వంగల రాజమౌళి-పద్మ కుమారుని వివాహానికి, బెగులూరు చల్ల రమేష్‌రెడ్డి కూతురు పూలు పండ్ల కార్యక్రమానికి మహదేవ్‌పూర్ జెడ్పీటీసీ భర్త, ప్రజాసేవకుడు గుడాల శ్రీనివాస్ శనివారం హాజరయ్యారు. అనంతరం రాపల్లి కోట యాదవ సంఘం పెద్దమనిషి బట్టి మల్లయ్య మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

నవతెలంగాణ-టేకుమట్ల

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బీమా గార్డెన్‌లో శనివారం జరిగిన టేకుమట్ల మండలం ఎంపేడు గ్రామానికి చెందిన దెబ్బట కృష్ణమాచార్యులు-రేవతిల వివాహ రిసెప్షన్ వేడుకలకు టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, జ్ఞాపిక అందజేశారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పెరుమాండ్ల క్రాంతి గౌడ్, నల్లభీమ్ రాజు .లాడే మహేందర్ తదితరులు ఉన్నారు.



నూతన దంపతులకు మాజీ ఎంపీపీ మల్లారెడ్డి ఆశీర్వాదం

మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన కుర్ర మల్లయ్యయాదవ్ అన్న గొర్రె పద్మ-సుధాకర్‌యాదవ్ కుమార్తె వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి పాల్గొని నూతన నూతన దంపతులు సంధ్యా-రజనీకాంత్‌యాదవ్‌లను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల నాయకులు బందెల నరేష్, గువ్వాడ లక్ష్మణ్, నారాయణరావు పాల్గొన్నారు.

ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా ఎర్ర భద్రయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్పీ) భూపాలపల్లి మండల అధ్యక్షుడిగా ఎర్ర భద్రయ్య మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మహాజన సోషలిస్టు పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి తెలిపారు. శనివారం చంద్రమౌళి విలేకరులతో మాట్లాడుతూ భద్రయ్య ఎంఎస్పీలో చురుకైన పాత్ర పోషిస్తూ విద్యార్థి, యువకులకు అవగాహన కల్పిస్తూ ఉద్యమాల్లో పాల్గొనడంతో ఆయన్ను మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్టు తెలిపారు. అనంతరం భద్రయ్య మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, కార్మికులు ఉద్యోగులు, విద్యార్థుల సమస్యలపై పోరాటానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద కుమార్, వేల్పుల సూరన్న, బొర్రా బిక్షపతి, మాజీ పొలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

పద్మశాలీలుకుల గణనలో సక్రమంగా వ్యవహరించాలి

పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సామల శ్రీనివాస్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పద్మశాలి ప్రజలు కుల గణాలలో ప్రక్రియలో సక్రమంగా వ్యవహరించాలని పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సామల శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా కుల గణన సమగ్ర సర్వే జరుగుతూన్న సందర్భంగా పద్మశాలీలందరూ సర్వేకు అధికారులు వచ్చినప్పుడు కుటుంబ వివరాలతో పాటు (7) ఏడవ నెంబర్ కాలంలో తప్పకుండా కులం పద్మశాలి అని కచ్చితంగా తెలపాలి అని అన్నారు. వాడుక భాషలో శాలోల్లము, నేత వాళ్లము, చేనేత కుటుంబము, పట్టుశాలి, రకరకాల వేరే పేర్లతో దయచేసి చెప్పకుండా మేము పద్మశాలి కులానికి చెందిన వారిని అని చెప్పి బీసీ కులాన్ని రాష్ట్రస్థాయిలో బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో నిరంతర పర్యవేక్షణ చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ-భూపాలపల్లి



హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో నిరంతర పర్యవేక్షణ చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్ర మార్క తెలిపారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వేపై సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్లు దష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లుకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగ స్వాములు అయ్యేల ఆహ్వానించాలని తెలిపారు. అనంతరం భూపాలపల్లి జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ, సిపిఓ, డిపిఓ, డీఈఓ, మున్సిపల్ కమిషనర్, బిసి, ఎస్సిపంచాయతి రాజ్, డిఆర్డీఓ, మండల, మున్సిపల్ నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సర్వే కొరకు జారీ చేసిన బుక్‌లెట్‌లో మొత్తం 56అంశాలున్నాయని ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాటెలుకు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు.ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే కు ఒక రోజు ముందు గ్రామాలు, పట్టణంలో విస్తత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేపై దుష్ప్రచారాలు నమ్మొద్దని పేర్కొన్నారు. ఏలాంటి సందేహాలు ఉన్న ఎంపిడిఓ, తహశీల్దార్ల దృష్టికి తేవాలని తెలిపారు. సర్వే కు నియమించిన ఎన్యూమరేటర్లు ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, కార్యదర్శులు, డిఆర్డీఓ సిబ్బంది మాత్రమే ఇంటింటికి వస్తారని, ఇతరులు వస్తే సమాచారం ఇవ్వొద్దని ప్రజలకు సూచించారు. సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సిపిఓ బాబూరావు, డిపిఓ నారాయణరావు, డీఈఓ రాజేందర్, మత్యశాఖ అధికారి అవినాష్, బిసి, ఎస్సి సంక్షేమ శాఖల అధికారులు శైలజ, సునీత, ఆర్డిఓ మంగీలాల్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

సామాన్యుడి వద్దకే న్యాయసేవ

హై కోర్టు న్యాయమూర్తి అలిశెట్టి లక్ష్మీనారాయణ

జిల్లా కోర్టులో న్యాయ సేవల దినోత్సవం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



సామాన్యుడి గుమ్మం వద్దకే న్యాయ సేవలు తీసుకువెళ్లాలని హైకోర్టు న్యాయమూర్తి అలిశెట్టి లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం జిల్లా ప్రధాన కోర్టులో లీగల్ సర్వీసెస్ డే (న్యాయ సేవల దినోత్సవం)ను పురస్కరించుకొని జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి హై కోర్టు న్యాయమూర్తి అలిశెట్టి లక్ష్మీనారాయణ విశిష్ట అతిధిగ హాజరై మాట్లాడుతూ.. ఉచిత, సత్వర, సమాన న్యాయం అందించాలనే ఉద్దేశంతో న్యాయ సేవాధికార సంస్థలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. లోక్ అదాలత్‌ల నిర్వాహణలో, రాజి మార్గంలో కేసులను పరిష్కారం చేయడంలో, న్యాయ అవగాహన కల్పించడంలో న్యాయ సేవాధికార సంస్థల పాత్ర ముఖ్యమైనది అని జడ్జి అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణబాబు మాట్లాడుతూ జిల్లాలో న్యాయసేవాధికార సంస్థ ప్రారంభం అయినప్పటి నుండి దాదాపుగా వందన్యాయ అవగాహన సదస్సులు నిర్వహించినట్టు చెప్పారు. సమావేశం అనంతరం జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల జడ్జిలతో హై కోర్టు జడ్జి న్యాయపరమైన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్‌విపి సూర్య చంద్రకళ, సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాంరెడ్డి, టి.కన్హయ్య లాల్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి. రామ చంద్రారావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జాబిశెట్టి సౌఖ్య, ఓఎస్‌డి బోనాల కిషన్, అడ్వొకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, స్పెషల్ పి.పి విష్ణువర్ధన్, అడిషనల్ పి.పి ఎండీ రఫీక్, పరిపాలనాధికారి అనితవాణి, కోర్టు సిబ్బంది, పొలిసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్యుమరేటర్లు సర్వేలో తప్పులు లేకుండా చూడాలి

జిల్లా ప్రత్యేక అధికారి వినయ్‌కృష్ణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యుమరేటర్లు నిబద్ధత, అంకిత భావంతో పనిచేసి పూర్తి చేయాలని జిల్లా ప్రత్యేక పర్యవేక్షణ అధికారి వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ నగర్‌లో జరుగుతున్న సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో తు.చ. తప్పక ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేయాలన్నారు. సర్వే ప్రక్రియలో ఎన్యుమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సర్వేపై ప్రజలకు సందేహాలుంటే నివత్తి చేయాలన్నారు. ప్రజలు ఎలాంటి అపోహాలు పడకుండా ఎన్యుమరేటర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎన్యూమరేటర్లును, సూపర్ వైజర్లును వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే ఫారాల నమోదును పరిశీలించారు. కోడ్‌లు స్పష్టంగా రాశారా, ఫార్మాట్‌లో ఉన్నాయా లేదా పరిశీలించి ఎలాంటి తప్పులు లేకుండా స్పష్టంగా వ్రాయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ ప్రత్యేక అధికారి సిద్దార్థ, ఆర్డీవో మంగీలాల్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహసిల్దార్లు సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్ కార్యదర్శి విజయేందర్, సూపర్‌వైజర్లు లక్ష్మి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

గణపురం : మండల కేంద్రంలోని కొత్తపల్లిలో జరుగుతున్న సర్వేను జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి డోర్ స్టిక్కర్‌లు, అంటించినది పూర్తి అయ్యాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్టిక్కర్లు అంటించిన ఇంటికి వెళ్లి పకడ్బందీగా సర్వే చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో మంగీలాల్, జెడ్పీ సీఈవో, తాహసిల్దార్ సత్యనారాయణస్వామి, ఎంపీడీవో భాస్కర్, అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి, ఎన్యుమారేటర్‌లు పాల్గొన్నారు.

ప్రజలు సర్వే అధికారులకు సహకరించాలి

ఎన్యుమరెటర్లకుపూర్తి సమాచారాన్ని అందించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రతి కుటుంబం సమగ్ర కుటుంబ సర్వే అధికారులకు సహకరించి ఎన్యుమరెటర్లకు పూర్తి సమాచారాన్ని అందించాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం భూపాలపల్లి మునిసిపల్ పరిధిలోని రెడ్డికాలనీలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఎన్యుమరేటర్లు సర్వే నిర్వహిస్తున్న సరళిని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం సర్వే అధికారులకు సహకరించి పూర్తి సమాచారాన్ని తెలియజేయాలని సూచించారు. ఈ సర్వే ద్వారా ప్రజల ఆర్థిక పరిస్థితులు, విద్యా, ఉపాధి అవకాశాలు, సామాజిక స్థితిగతులు, కుల వివరాలు వంటి అంశాలను సమగ్రంగా సేకరించడం జరుతుందని అన్నారు. ఈ సర్వే ప్రక్రియతో ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం సాధ్యమవుతుందన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాల లబ్ధికి సర్వే ఎంతగానే ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలో మొదటి విడతగా హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పూర్తి చేసి ఇళ్ల జాబితాను గుర్తించడం జరిగిందని, హౌసి లిస్టింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించారని ఎన్యూమరేటర్లును, సూపర్ వైజర్లును, మండల నోడల్ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ ప్రత్యేక అధికారి సిద్ధార్థరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి గైర్హాజర్ ఉద్యోగులకు కౌన్సిలింగ్

అందరిని విధుల్లోకి రప్పించడమే ధ్యేయం

భూపాలపల్లి ఏరియా జీఎం రాజేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణివ్యాప్తంగా గైర్హాజరు ఉద్యోగులకు యాజమాన్యం కౌన్సిలింగ్ నిర్వహణలో భాగంగా శనివారం భూపాలపల్లి ఏరియాలోని గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించినట్టు ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. గత మంగళవారం నుండి కుటుంబీకుల సమక్షాన ఆయా గనులు, డిపార్ట్మెంట్లలో కౌన్సిలింగ్ నిర్వహించారు. వారి సమస్యలు, అనారోగ్య సమస్యల పరిష్కారానికి కౌన్సిలింగ్ దోహదపడుతుందన్నారు. సింగరేణి వ్యాప్తంగా 24భూగర్భగనులు, 18 ఓపెన్ కాస్ట్ గనులలో, అనుబంధ విభాగాలలో 0-75 మస్టర్ల లోపు చేసిన వారిని 1900 ల మందిని గుర్తించడం జరిగిందన్నారు. భూపాలపల్లి ఏరియాలో 262 మంది గైర్హాజరు కార్మికులు ఉన్నారని, వారికీ కుటుంబీకుల సమక్షాన కౌన్సిలింగ్ నిర్వహించినట్టు తెలిపారు. సంస్థలో ఉద్యోగిగా కొనసాగాలంటే వారానికి రెండు, 52వారాల్లో 100మస్టర్లు కంపల్సరిగా చేయాలని, భూగర్భ గనులలో పని చేసే ఉద్యోగులకు 190మస్టర్లు, సర్ఫేస్ విభాగాల్లో పని చేసే కార్మికులకు 240మస్టర్లు చేయడం ద్వారా బోనస్, లాభాల వాటా, ఇతర సదుపాయాలు పొందుతారని తెలిపారు. భూపాలపల్లి ఏరియాలో గైర్హాజరు కార్మికులపై ప్రత్యేక దృష్టి సారించి, అనేక దఫా లుగా కుటుంబీకుల సమక్షాన కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నప్పటికీ కొంతమంది కార్మికులలోనే మార్పు వచ్చిందని, మార్పు రాని కార్మికులపై వేటు వేయడానికి కూడా యాజమాన్యం సిద్ధంగా ఉన్నదని సమాచారం తెలిసినట్లు వివరించారు.



ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడి సమంజసం కాదు

బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్

నవతెలంగాణ-గోవిందరావుపేట



దళితబంధు రెండో విడత లబ్ధిదారుల కోసం డిమాండ్ చేస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై పోలీసుల దాడిని బీఆర్‌ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు లాకావత్ నరసింహ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో నరసింహనాయక్ మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా హుజురాబాద్ చౌరస్తాలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై పోలీసులు దాడి చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. కౌశిక్‌రెడ్డిపై జరిగిన దాడిని ప్రజలు ప్రజా సంఘాలు, మేధావులు తీవ్రంగా ఖండించాలని, ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో బీఆర్‌ఎస్‌కు అండగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు హామీలను అమలుపరచడంలో దారుణంగా వైఫల్యం చెందిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము అరకొరగా ఉచిత కరెంటు తప్ప మిగతా దేవి పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని అన్నారు. సన్నధాన్యం ఖరీదు చేస్తామన్న ప్రభుత్వం ఇప్పటివరకు మండలంలో ఒకటి రెండు చోట్ల మాత్రమే నామమాత్రపు ఖరీదులు చేసిందని ఖరీదు చేసిన ధాన్యాన్ని ఇప్పటివరకు తరలించకుండా తాత్సారం చేస్తున్నారని అన్నారు. కే ఎస్ ఎం రకాన్ని మాత్రమే ఇప్పటి వరకు ఖరీదు చేశారని మిగతా రకాల సన్నధాన్యం పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. హామీలు అమలు అయ్యేవరకు పోరాటం తప్పదని అందరూ కలిసి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు రుద్రబోయిన మల్లేష్‌గౌడ్ సీనియర్ నాయకుడు అజ్మీర లక్ష్మణ్ నాయక్‌రాజు, వస్రం నాయక్, జాస్తి శ్రీనివాసరావు, రాజు కుర్రథిరాం దేవా రాథోడ్ మిట్టునాయక్ పాల్గొన్నారు.

మేడారంలో 'కోతుల' సమస్య పరిష్కరించాలని కార్యదర్శికి వినతి

నవతెలంగాణ-తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో విస్తరిస్తున్న కోతుల సమస్యను పరిష్కరించాలని మండల ప్రజలు శనివారం పంచాయతీ కార్యదర్శి కొర్నేబెల్లి సతీష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరచూ కోతుల దాడులతో భయాందోళనలు గురవుతున్నారని తెలిపారు. తోటలు, పంటలను నాశనం చేస్తున్నాయని అన్నారు. మేడారంలో వనదేవతల దర్శనానికి వచ్చిన భక్తులను కూడా వంటలు చేసుకోకుండా అనేక ఇబ్బందులు గురి చేస్తున్నాయని అన్నారు. పంటలు నాశనం చేసుడే కాకుండా ఇండ్లలో ఉన్న నిత్యవసర సరుకులను కూడా ఆగం ఆగం చేస్తున్నాయని, వ్యక్తులపై దాడులు చేసి గాయాలపాలు చేస్తున్నాయన్నారు. కోతుల సమస్య పరిష్కరించే నాథుడే కరువయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతులను పట్టించి దూరంగా తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చేయడం బాబురావు, పీరిల వెంకన్న, రానా రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

'రవిచందర్'కు బంజార సంఘం సన్మానం

నవతెలంగాణ-ములుగు



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్‌ను శనివారం బంజార సంఘం నాయకులు శాలువలు, బోకులతో సత్కరించారు. ఈ సందర్భంగా బంజార సంఘం నాయకులు మాట్లాడుతూ ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన బంజార ముద్దుబిడ్డ బానోత్ రవిచందర్‌కి ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర మంత్రి సీతక్కకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బంజారాల జాతి నుండి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి పొందిన రవిచందర్‌కు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవిచందర్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి చేపట్టిన సందర్భంగా సన్మాన కార్యక్రమం చేపట్టినా బంజార సంఘం అధ్యక్షులు పోరికా మోహన్‌లాల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర మంత్రి సీతక్క కి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కు ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎస్ఐగా పదోన్నతి పొందిన పోరిక రాజుకు, డాక్టర్లు వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా బంజార సంఘం నాయకులు, ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడి హేయమైన చర్య

నవతెలంగాణ-ములుగు



అంబేద్కర్ విగ్రహం సాక్షిగా హుజురాబాద్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై జరిగిన పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తు న్నామని బీఆర్‌ఎస్ నియోజకవర్గ జిల్లా నాయకులు ముఖ్య జంపన్న అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత ఆర్థిక సహాయం చెల్లించాలని కోరడమే కౌశిక్‌రెడ్డి చేసినా తప్పా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా అని ఇది ప్రజా పాలన కాదు, రేవంత్ మార్కు రాక్షస పాలన, కాంగ్రెస్ మార్కు నిరంకుశ పాలన, ఇందిరమ్మ ఎమర్జెన్సీ నాటి నిర్బంధ పాలన అన్నారు. అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మా ఎమ్మెల్యే ఆరోగ్యం, భద్రత పట్ల పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, అరెస్ట్ చేసిన బీఆర్‌ఎస్ నాయకులను, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన పుట్ట మధు

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్-శైలజ దంపతులతో పాటు కుటుంబ సమేతంగా శనివారం మర్యాదపూర్వకంగా హైదారా బాద్‌లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పలు అంశాలపై చర్చించినట్టు తెలిసింది.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-టేకుమట్ల



మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామంలో.రూ...5లక్షల నిధులతో మంజూరైన సిసి రోడ్డు పనులను ఎల్లమ్మ గుడి ఆవరణంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పల్లెల్లో గల్లీ గల్లీకి సిసి రోడ్లు వేయడం జరుగుతుందని, ప్రస్తుతం మట్టి రోడ్లు లేని గ్రామాల లక్ష్యంగా ప్రభుత్వం సిసి రోడ్లు మంజూరు చేసి నిర్మిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కత్తి సంపత్ గుడి చైర్మన్ వంగ ప్రభాకర్,మాజీ సర్పంచ్‌లు వంగ కుమారస్వామి, చదువు మహేందర్‌రెడ్డి, నాయకులు గ్రామ ప్రధాన కార్యదర్శి బొనగిరి తిరుపతి, తుమ్మేటి సురేందర్ రెడ్డి,శ్రీధర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం | నవంబర్ 10, 2024 | www.navatelangana.com

ఎస్సీ వర్గీకరణ అమలు చేయకపోతే యుద్ధానికి సిద్ధం

నవతెలంగాణ-లింగాలఘనపురం



అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకువచ్చిన తరువాతనే ఉద్యోగాలు భర్తీ చేయలని ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోనీ స్థానిక దీప్తి ఫంక్షన్ హాల్లో అనుబంధ సంఘాల మండల నూతన కమిటిల ఎన్నిక సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్ మాదిగ అధ్యక్షత వహించగా జాతీయ నేతలు బొడ్డు దయాకర్ మాదిగ, వేల్పుల సూరన్న మున్నూరుకాపు కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ వర్గీకరణ అమలుపై జాప్యం చేస్తున్నారని రేవంత్ సర్కారుతో మాదిగలు ఉప కులాలు పోరాటాల ద్వారానే వర్గీకరణ అమలు చేయించుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీర్రు విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం సోమరాజు, ఎంఎస్పి జిల్లా నాయకులు నల్ల లాజర్ మాదిగ ఎమ్మార్పీ ఎస్ ఎంఎస్పి నేతలు నర్సింగ రవి మాదిగ నల్ల ఉపేందర్ మాదిగ గండి సురేష్ మాదిగ కొంపెల్లి నాగార్జున పాల్గొన్నారు.

రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ పథకంలో కొంతమంది రైతులకే లబ్ధి చేకూరిందని, పథకం అమలులో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ప్రభుత్వాన్ని విమర్శించారు. మండల కేంద్రంలో శనివారం పార్టీ మండల కార్యదర్శి బత్తిని సదానందం అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. విజిలెన్స్ అధికారులతో బ్లాక్ మార్కెట్ వ్యాపారులపై దాడులు చేసి చర్యలు తీసుకొని, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. హైడ్రాలో ఉన్నత వర్గాల కబ్జాలపై చర్యలు తీసుకోవాలని, పేదల ఇండ్ల జోలికి వస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు అండగా ప్రేరణ ఫౌండేషన్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నిరుపేద కుటుంబాలకు అండగా ప్రేరణ ఫౌండేషన్ ఫౌండేషన్ నిలబడుతుందని శనివారం హనంకొండ హంటర్ రోడ్ శాయంపేట సుజిత్ నగర్ లోని సంచార జాతి కుటుంబాలకు పిల్లలకు రెండో శనివారం కారణంగా బడి మూసివేసిన పిల్లలకు దాతలు సమ్మయ్య వారి కుటుంబీకులు మధ్యాహ్న భోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా వికాస ప్రేరణ ఫౌండేషన్ ఉపేందర్ రెడ్డి సభ్యులు శ్రీలత రెడ్డి , రాజ వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేత్రాలను సంరక్షించుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

సర్వేంద్రియానం నయనం ప్రధానం అని, అన్ని జ్ఞానేంద్రియాలలో కంటే నేత్రాలు అతి ప్రధానమైనవని, ప్రతి ఒక్కరూ తమ నేత్రాలను పరిరక్షించుకోవాలని ఆప్తాల్మిక్ టెక్నీషియన్ జి. వెంకన్న అన్నారు. శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సూర్యనాయక్ తండ యూత్ అధ్యక్షులు గుగులోతు (తీన్మార్) జై, లయన్స్ క్లబ్ ఆఫ్ కాలేశ్వరం, మహాదేవపూర్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆప్తాల్మిక్ టెక్నీషియన్ వెంకన్న 200 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి డ్రాప్స్ పంపిణీ చేశారు. 50 మందికి శస్త్ర చికిత్స కోసం సికింద్రాబాద్ పుష్పగిరి నేత్ర వైద్యశాలకు రిఫర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాభూమి మాకు ఇప్పించి న్యాయం చేయండి

నవతెలంగాణ-శాయంపేట



తమ పట్టాభూమిని ఆక్రమించేందుకు యత్నిస్తున్న వ్యక్తి నుండి తమ భూమిని కాపాడాలని ఆ వ్యక్తి నుండి తమకు ప్రాణభయం ఉందని రక్షణ కల్పించాలని కోరుతూ మండలంలో కేంద్రానికి చెందిన చిట్టిరెడ్డి రమాదేవి, రాజిరెడ్డిలు అధికారులను వేడుకున్నారు. పత్తిపాక గ్రామ శివారులోని సర్వేనెంబర్ 532/బి లో 30 గుంటల భూమిని 1996 ఏప్రిల్ 18న చిట్టిరెడ్డి జక్కిరెడ్డి వద్ద నుండి కొనుగోలు చేసిన భూమిని పట్టా పాస్ పుస్తకం చేసుకున్నామని, ఆ భూమి పై తెలంగాణ ప్రభుత్వం జారీచేసిన పట్టా పాస్ పుస్తకం ఉందని, రైతుబంధు కూడా వస్తుందని, మోకాలో ఉన్నామని, అయినప్పటికీ రజనీకర్ రెడ్డి అనే మరో రైతు మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తూ భూమి చుట్టూ సిమెంటు పోల్స్ పాతాడని, మా భూమి మాకు ఇప్పించి న్యాయం చేయాలని రైతు చిట్టిరెడ్డి రమాదేవి రాజిరెడ్డిలు అధికారులను వేడుకుంటున్నారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

రెచ్చగొట్టే మాటలు మాట్లాడడం సరికాదు

నవతెలంగాణ-శాయంపేట

రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం జరుగుతుందని ప్రశ్నిస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై అగ్రకుల రెడ్డి జేఏసీ నాయకులు చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ దామెరకొండ కొమురయ్య, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు జక్కుల రఘు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం అయన విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు జక్కుల రఘు, ఉపాధ్యక్షులు నూనె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆడప ప్రభాకర్, యూత్ అధ్యక్షులు శ్రీరాముల అనిల్ పాల్గొన్నారు.

స్వాతంత్ర సమరయోధురాలు మృతి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని దండేపల్లి గ్రామానికి చెందిన దేవులపల్లి కొమరమ్మ 94 స్వాతంత్ర సమరయోధురాలు అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

చిరస్థాయిగా నిలిచే దేవాలయం నిర్మాణం : ఎమ్మెల్యే రేవూరి



నవతెలంగాణ-ఆత్మకూరు

భారతదేశ చరిత్రలో పూర్తి రాతి కట్టడంతో పునర్నిర్మాణం చేసిన ఏకైక దేవాలయముగా పంచలింగాల శివాలయం నిలుస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో రూ.3.5 కోట్లతో పునర్నిర్మాణం పూర్తి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల్లో చివరి రోజు పరకాల ఎమ్మెల్యే అర్ధరాత్రి అర్ధనారీశ్వరుని కళ్యాణంలో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల శ్రమకు భారతదేశ చరిత్రలోనే అద్భుతమైన దేవాలయాన్ని నిర్మాణం చేశారని కొనియాడారు. గణపతి శివ పార్వతులు, సుబ్రమణ్యేశ్వర స్వామి అనుగ్రహం ఉంటేనే ప్రజలందరూ అన్ని రంగాలలో రాణిస్తారని ఆయురారోగ్యాలతోటి అష్టైశ్వర్యాలు పాడిపంటలతో తులతూవుతారు అన్నారు. ఎమ్మెల్యే తో పాటు మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, రాష్ట్ర ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు, పరకాల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాదాసి శ్రీధర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి, గుండెబోయిన శ్యామ్, మత్స్యశాఖ చైర్మన్ బయ్య తిరుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బరపట్ల కిరీటి, ఆలయ కమిటీ బందం పాల్గొన్నారు. కళ్యాణ వేడుకల్లో ఖమ్మం ఎసిపి జూపల్లి శివరామయ్య, పరకాల ఏసిపి కిషోర్ కుమార్, ఆత్మకూరు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, సీఐ సంతోష్ కుమార్, ఎస్సై పరమేష్, పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి అండగా ఉంటా

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని పెంచికలపేట కు చెందిన కాంగ్రెస్ మం డల ప్రధాన కార్యదర్శి మంద పెల్లి ప్రసాద్ తండ్రి మందపెల్లి రాజమల్లు ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర యువజన నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి శనివారం రాజమల్లు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆర్థిక సాయం అం దజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు లింగయ్య, కుండే కృష్ణంరా జు, వెన్నపురెడ్డి నాగరాజు, మంగరాజు, కొమ్ముల శ్రావణ్, మందపెల్లి సుధా కర్, ముదిగిరి లింగయ్య, ఉప్పునూతల శ్రీనివాస్, గోవింద్ అఖిల్, దురిశెట్టి శ్రవణ్, మంగనితిన్, కొలగాని రాజు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ-దామెర

ఎస్సీవర్గీకరణను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు మంద రాజు, దినేష్‌మాదిగలు పిలుపునిచ్చారు. దామెర మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తలు సమావేశం ఎమ్మార్పీఎస్ గోవింద్ రవికుమార్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గద్దెల సుకుమార్ మా బండారి సురేందర్ మాదిగ, పుట్టా బిక్షపతి మాదిగ, ఏకు రవీందర్ మాదిగ, జిల్లెల్ల మురళి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాల అటెండర్ మృతి

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అటెండర్ గా పని చేస్తున్న కన్నెబోయిన రమేష్ అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మతి చెందాడు. రమేష్ మృతి చెందడంతో శనివారం విద్యాశాఖ మండల అధికారి పోతుగంటి నర్సయ్య రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించడంతో పాటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో కలిసి పదివేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సలేంద్ర సోమన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

మండలంలోని చాగల్లు గ్రామానికి చెందిన పసునూరి వేణుగోపాలచారి కుమారుడు సాయికిరణ్, చెప్పాల వెంకటయ్య కుమారుడు చెప్పాల ప్రభాకర్ మరణించగా, శనివారం కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోగుల సారంగపాణి, గ్రామనాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈకార్యక్రమంలో నాయకులు మాదిరెడ్డి రాఘవరెడ్డి, చేపూరి ప్రభాకర్, పొన్న రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేలో ఉద్యమకారులను గుర్తించాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని వర్ధన్నపేట నియోజకవర్గం ఫోరమ్ అధ్యక్షులు చిలువేరు రమేష్ అన్నారు.శనివారం హసన్ పర్తి మండల కేంద్రంలో జరిగిన ప్రెస్ మీట్ రమేష్ లో మాట్లాడారు. ఈ సమావేశంలో బాషబోయిన రవీందర్ యాదవ్, రామంచ మధుకర్, ప్రభాకర్, భిక్షపతి, రవీందర్ గౌడ్, బాబు, నాగరాజు, జ్ఞానేశ్వర్, రాజేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కేయు సీఐని కలిసిన బందెల రాజభద్రయ్య

నవతెలంగాణ-హసన్‌పర్తి

కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా భాద్యతలు తీసుకున్న సుంకరి రవికుమార్ ను టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా రాజభద్రయ్య సీఐ రవికుమార్ కు పూల బోకే అందించి, శాలువాతో సత్కరించారు.హసన్ పర్తి మండలంలోని కేయు పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో శాంతి భద్రతల గూర్చి రాజభద్రయ్య సీఐ రవికుమార్ తో చర్చించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రావుల రాంబాబు, ప్రసాద్,నమిండ్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

22న యుద్ధభేరి మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నవంబర్ 22న జరిగే విద్యార్థి యుద్ధభేరి మహాసభలను జయప్రదం చేయాలని శనివారం తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ కుమార్ అన్నారు. శనివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం లో వర్కింగ్ ప్రెసిడెంట్ దామర్ల సత్యనారాయణ, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మేడిరాజు, జిల్లా అధ్యక్షులు గోవిందరాజు, వైస్ ప్రెసిడెంట్ మచ్చ నవీన్, ప్రకాష్, ఎల్లేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

కుల గణన సర్వేలో ప్రాధాన్యత ఇవ్వాలి

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతన్న ఇంటింటి కుల గణన సర్వేలో తెలంగాణ మలి దశ ఉద్యమకారులకు సర్వే పత్రంలో ప్రత్యేక కాలాన్ని ఏర్పాటు చేసి ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నలమాస రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో మలిదశ ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 250 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం, పెన్షన్ అందిస్తామని ప్రకటించిందని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందిపరిచిన అంశాలను అమలు చేసి ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు సంఘీ వెంకన్న యాదవ్, అనుముల అంజి రావు, నారగోని ఎల్లయ్య గౌడ్, ఎడవెల్లి దండయ్య, జోగు పరుశరాములు, బోరెడ్డి మల్లారెడ్డి, నేపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు